# జిల్లా గ్రంథాలయంలోని కూలిపోయిన పాత బ్లాక్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్



8 లో..

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం 13, జనవరి 2024




# కాంగ్రెస్ విధేయతకు చిరునామా...నాగా

- అధిష్ఠానం నిర్ణయమే శిరోధార్యమంటారు
- నిబద్ధత, విధేయతకే ప్రాధాన్యమిస్తారు
- రాష్ట్రమంత్రి పొంగులేటికి అత్యంత సన్నిహితుడు
- ఎమ్మెల్సీ సీటైన నాగాను వరించేనా....





కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)

- రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కాకుండానే టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు కుటుంబం కాంగ్రెస్ పార్టీకి విధేయతగా ఉంటూ నేటి వరకు కాంగ్రెస్ విధేయతకు చిరునామాగా సీతారాములు నిలిచారు. తల్లితండ్రుల నుండి కాంగ్రెస్ పార్టీ మక్కువపై అదేపార్టీలో కొనసాగుతూ సందర్భం వచ్చినప్పుడల్లా రాష్ట్ర పార్టీ తనను గుర్తించి ప్రజాప్రతినిధి పదవీకి ఎంపిక చేస్తుందేమోనన్న ఆశతో కొనసాగుతూనే ఉన్నారు.

2 లో..

# జిల్లాను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తా

-ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య



2 లో..

# ఇల్లందులో మొదలైన రాజకీయ వేడి....

- మళ్లీ తెరపైకి అవిశ్వాస ప్రస్తావన....
- మున్సిపల్ చైర్మన్ కు వ్యతిరేకంగా....
-19 మంది వార్డు కౌన్సిలర్లు సిద్ధం....
-సంతకాలతో కూడిన ఫామ్
1 కలెక్టర్ కు అందజేత....



2 లో..

# ఎంజేఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షునిగా కనుకు



3 లో..

# కాంగ్రెస్ విధేయతకు చిరునామా...నాగా



రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో కొనసాగినప్పటికి సీతారాములు ఆనాటి అధికార పార్టీ నాయకుల అదిరింపులు, బెదిరింపులకు భయపడకుండా కాంగ్రెస్ జెండాను భుజాన వేసుకొని నియోజకవర్గంలో గ్రామగ్రామాన, పట్టణాల్లోని అన్ని వార్డుల్లో విసృత ప్రచార కార్యక్రమాన్ని 2018 లో జరిగిన ఎన్నికల సమయంలో కూడా బిసీ వర్గానికి చెందిన సీతారాములుకు నియోజకవర్గ అసెంబ్లీ సీటు కేటాయించే విషయంలో కూడా ఎఐసిసికి చెందిన సిడబ్ల్యూసి కమిటీ దృష్టికి చేరింది. సదరు కమిటీ సభ్యులు ఆయనను ఢిల్లీకి పిలిపించి అసెంబ్లీ సీటు కేటాయించే విషయంలో చర్చించిన విషయం పాఠకులకు విధితమే. అయినప్పటికి కాంగ్రెస్ పార్టీపై విరక్తి చెందకుండా ఏనాటికైనా పార్టీకి తాను చేసిన సేవలకు గుర్తింపు లబిస్తుందన్న ఆశతో కొనసాగుతూ వచ్చారు. ఈ క్రమంలో ఎఐసిసి నేత రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడోయాత్ర, వరంగల్‌లో జరిగిన సభలో తెలంగాణలో పర్యటించిన సందర్బంగా సీతారాములుతో పాటు సీనియర్ నాయకులతో కలిసి ఆ పాదయాత్రలో పాల్గొన్నారు. అలాగే పార్టీ కష్టకాలంలో సైతం జెండాను మోసి నియోజకవర్గ కార్యకర్తలకు అండగా నిలిచారు. ఈ క్రమంలోనే 2023లో జరిగిన ఎన్నికల్లో కూడా కొత్తగూడెం నియోజకవర్గం తరపున ఎమ్మెల్యేగా దరఖాస్తు చేసుకున్నారు. అయితే కాంగ్రెస్ సిపిఐ పొత్తులో భాగంగా కొత్తగూడెం అసెంబ్లీ స్థానాన్ని సిపిఐ పార్టీకి కేటాయించడం జరిగింది. అప్పటి వరకు కొత్తగూడెం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు తనకే అవకాశం వస్తుందని నియోజకవర్గం వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలకు వివరిస్తూ వారిలో మనోధైరాన్ని నింపారు. ఊహించని విధంగా బిఆర్ఎస్ పార్టీలో కొనసాగిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావ్ల కాంగ్రెస్‌లో చేరడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ ఊపందుకుంది. ఈ క్రమంలో కొత్తగూడెం నియోజకవర్గం నుండి తనకే సీటు లభిస్తుందని ఆశగా ఎదురుచూసారు. ఇదిలా ఉండగా పొత్తులో భాగంగా కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ పార్టీకి కేటాయంచిన వెనువెంటనే పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పార్టీ టిక్కెట్ కోసం ఎదురుచూస్తున్న నాగా సీతారాములును తనవద్దకు పిలిపించుకొని రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనంటూ సీతారాములును బుజ్జగించి సిపిఐ అభ్యర్థి విజయం కోసం కష్టపడాలని సూచించారు. అనుకున్న విధంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే కాక పొంగులేటి, తుమ్మల ఇద్దరు రాష్ట్ర మంత్రులయ్యారు. దీంతో నాగాసీతారాములు భవిష్యత్తులో ఖమ్మం పార్లమెంట్‌కు జరిగే ఎన్నికల్లో తనను అభ్యర్థిగా ఎంపిక చేయాలంటూ రాష్ట్రమంత్రి పొంగేలేటి దృష్టికి తీసుకెళ్లారు. సిపిఐ అభ్యర్థి గెలుపు నాగాసీతారాములు కీలకపాత్ర పోషించారనడంలో ఎలాంటి సందేహం లేదు. దీనిని గుర్తించిన పొంగులేటి ద్వారా ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించే అవకాశలున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీనే ఖమ్మం పార్లమెంట్ స్థానం నుండి బరిలో దిగే అవకాశాలున్నాయని ఆ పార్టీలో విస్తృత ప్రచారం జరుగుతుంది. అయినప్పటికి సీతారాములు నిరుత్సాహపడకుండా మరోసారి రాష్ట్రమంత్రి పొంగులేటిని కలుసుకొని ఈ నెలలో జరిగే శాసనమండలి ఎన్నికల్లో అభ్యర్థిగా ఎంపిక చేసే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. పొంగులేటి ఎమ్మెల్సీ సీటు సీతారాములు కేటాయించే విషయంలో చొరవ తీసుకుంటారన్న అభిప్రాయాన్ని సీతారాములు తన ముఖ్య అనుచరులతో వ్యక్తం చేసిన్లు సమాచారం.

**– నాగాకు ఎమ్మెల్సీ సీటైనా వరించేనా...**

కాంగ్రెస్ పార్టీకి విధేయతగా ఉంటూ ఆ పార్టీ అభివృద్ధి కోసం గ్రామగ్రామన తిరుగుతూ విశేష కృషి చేస్తున్న నాగాసీతారాములు నిరుత్సాహ పడకుండా తనకు రాజకీయంగా తగిన ప్రాధాన్యత లభిస్తుందని ఆశాబావం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగూడెం నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే సీటు కోసం పోటీపడిన మరో సీనియర్ నాయకులు తన ఆశ నెరవేరకపోవడంతో అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా సీతారాములు కూడా పార్టీ మారాలంటూ ఆయనపై అనేక రకాలుగా వత్తిడి పెంచినప్పటికి లొంగకుండా రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సూచనల మేరకు సిపిఐ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేశారు. రాష్ట్రంలో 119 అసెంబ్లీ స్థానాలుండగా వాటిలో ఒక్క బిసి అభ్యర్థిని కూడా ఆ పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకోకపోవడంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి అభ్యర్థిగా తనకు అవకాశం కల్పిస్తారన్న ఆశతో సీతారాములు ఎదురుచూస్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ రాష్ట్ర అధిష్టాన వర్గానికి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిసి వర్గానికి చెందిన తనకు అవకాశం కల్పించాలని లేఖను కూడా అందచేశారు. శాసనసభ్యులచే ఎన్నుకోబడనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు అవకాశం కల్పించాలని కోరుతున్నప్పటికి ఎమ్మెల్సీ సీటైన ఆయనకు దక్కేనా... లేదా వేచి చూడాల్సిందే..

# ఇల్లందులో మొదలైన రాజకీయ వేడి...

**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్ న్యూస్)**

మున్సిపాలిటీలో గత కొన్ని నెలలుగా చల్లారిన అవిశ్వాస తీర్మాన ప్రస్తావన మళ్ళీ తెరమీదకు రావడంతో రాజకీయం మరింత వేడెక్కిందనేది స్పష్టమవుతుంది. సుమారుగా 2 సంవత్సరాల క్రితం ఇల్లందు మున్సిపల్ చైర్మన్ పై మెజార్టీ కౌన్సిలర్లు పలు విమర్శలు విధితమే. అంతేకాకుండా మున్సిపల్ చైర్మన్ గద్దె దించేందుకు మెజార్టీ కౌన్సిలర్లు అప్పటి జిల్లా కలెక్టర్ కు అవిశ్వాస తీర్మాన నోటీసు ఇవ్వడం జరిగింది. ఇల్లందుతో పాటుగా రాష్ట్రవ్యాప్తంగా పలు మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో సైతం చైర్మన్, మేయర్ లపై అవిశ్వాసం పెట్టాలని కోర్టును ఆశ్రయించిన్నట్లు తెలుస్తుంది. కానీ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ రెండో దఫా అధికారంలోకి రావడంతో మున్సిపల్ చట్టాలను కొంత సవరణ చేయడం జరిగింది. పాలకవర్గంపై అవిశ్వాస తీర్మాన గడువును నాలుగేళ్లకు పెంచుతూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. అంతేకాకుండా మున్సిపల్ చట్టాన్ని ఆమోదించాలని కోరుతూ గవర్నర్కు క్యాబినెట్ తీర్మాన పత్రాన్ని పంపడం జరిగింది. దింతో మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మేయర్లు, కార్పొరేటర్లు హైకోర్టును ఆశ్రయించారు. ఈలోపే తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల హడావిడి మొదలైంది. ఈ క్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యేల మధ్య బేధాభిప్రాయాల కారణంగా మున్సిపల్ చైర్మన్ మాజీ మంత్రి తుమ్మల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా మున్సిపల్ చైర్మన్ వెంట మున్సిపల్ పాలకవర్గంలోని ముగ్గురు కౌన్సిలర్లు మాత్రమే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడం జరిగింది. దీంతో చైర్మన్ పై అవిశ్వాస తీర్మానానికి కౌన్సిల్ సభ్యుల బలం 19 కి చేరిందనే చెప్పొచ్చు. తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయాలు మేరకు 2024 జనవరి నెలతో నాలుగు సంవత్సరాలు పూర్తి అవుతున్నందున మరల అవిశ్వాస తీర్మానాలు తెరమీదకు రావడం జరుగుతుంది. ఇల్లందు మున్సిపల్ 19 మంది కౌన్సిలర్లు సంతకాలతో కూడిన అవిశ్వాస తీర్మాన నోటీసును ప్రస్తుత జిల్లా కలెక్టర్ కు అందజేశారు. అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ పలు మున్సిపాలిటీలలో చైర్మన్ లపై అవిశ్వాస తీర్మానాలు పెట్టడం జరిగింది. మరికొన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో ఆ ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. ఇల్లందు మున్సిపాలిటీలో ప్రధానంగా కౌన్సిలర్లు తమ వార్డులో అభివృద్ధికి మున్సిపల్ చైర్మన్ సహకరించడం లేదని, మహిళా కౌన్సిలర్ల పట్ల చిన్నచూపు చూస్తున్నారని ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అభివృద్ధి పనులను తన సమీప బంధువుతో బినామీ కాంట్రాక్టు పనులు చేపిస్తున్నారని అసమ్మతి కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఇల్లందు మున్సిపాలిటీలో చైర్మన్ పై అవిశ్వాసానికి మొగ్గితే ఏమి జరుగుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

## జిల్లాను అభివృద్ధి పదంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తా



కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్‌న్యూస్) – అందరి సమన్వయం,సహకారంతో జిల్లానుఅభివృద్ధిపదంలో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం క్లబ్‌లో జడ్పి చైర్మన్ గా పనిచేస్తూ ఇల్లందు శాసనసభ్యునిగా ఎన్నికైన సందర్భంగా నిర్వహించిన జరిగిన ఆత్మీయ



అభినందన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జడ్పి చైర్మన్‌గా 4 సంవత్సరాల 4 నెలలు పని చేసినట్లు చెప్పారు. నిరుపేద కుటుంబంలో పుట్టిన తాను అంచెలంచలుగా వివిధ పదవులు చేపట్టి శాసనసభ్యునిగా ఎదిగానని చెప్పారు. నన్ను ఇంత వాడిని చేసిన ప్రజల రుణం తీర్చుకోలేనిదని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల సమస్యలను దృష్టిలో పెట్టుకుని నిరు పేద వర్గాల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. తన రాజకీయ జీవితంలో ప్రజల మన్ననలు, ఆదరాభిమానాలు పొందటం చాలా సంతోషమని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ జడ్పీ చైర్మన్‌గా పదవి బాధ్యతలు నిర్వర్తిస్తూ ఇల్లందు శాసనసభ్యులుగా గెలుపొందిన కోరం కనకయ్య పరిపాలలో ప్రజల మన్ననలు పొందారని చెప్పారు. పరిపాలనలో అధికారులకు ఎప్పటికపుడు తగు సలహాలు సూచనలు అందిస్తూ ముందుకెళ్లారని అభినందించారు. జిల్లా అభివృద్ధిలో రోల్ మోడల్ గా తీర్చిద్దేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్ర శేఖర్ రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, జడ్పి సీఈఓ విద్యాలత, డిప్యూటీ సీఈవో నాగలక్ష్మి, ఉపాధి కల్పన అధికారి వేల్పుల విజేత, జడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిడివోలు, కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కోరం కనకయ్య దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**–ఎస్ఐ రాజ్‌కుమార్**

బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) – క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఎస్ఐ రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన బూర్గంపాడు లోని 16వ యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ 16 సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన మిత్రునికి జ్ఞాపకార్థంగా క్రికెట్ పోటీలు ఇంత ఘనంగా నిర్వహించడాన్ని ఆయన అభినందించారు. అలాగే క్రీడలు అనేది యువతలోని దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి వారి ప్రతిభను ప్రపంచం నలుమూల చాటి చెప్పటానికి దోహదపడతాయన్నారు. సంక్రాంతి సెలవుల్లో యువత చెడుదారులకు వెళ్లకుండా ఇటువంటి క్రీడా పోటీలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి క్రీడలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిరుపరపు స్వప్న మొదటి నగదు బహుమతి ప్రదాత సొసైటీ డైరెక్టర్ బొల్లు రవికుమార్, మాజీ జడ్పిటిసి బట్ట విజయ గాంధీ, మాజీ ఎంపీటీసీ జక్కం సర్వేశ్వరరావు, న్యూ సెంచరీ కరస్పాండెంట్ ఆశిక్, సీనియర్ క్రీడాకారుడు సాదిక్, ఆర్గనైజింగ్ కమిటీ సలహాదారులు సోహెల్ పాషా, గొనెల సర్వేశ్వరావు, భజన సతీష్, గోనెల నాని, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు భజన ప్రసాద్, అబ్దుల్ సలీం, కన్నబోయిన సారథి, శనగ కిషోర్, అబ్దుల్ నయీమ్, బబ్బురాయుడు, సత్తిపండు, మంద ప్రసాద్, అనిల్ చౌదరి, నాగరాజు, కార్తీక్, వెంకట్.,పత్రిక విలేకరులు క్రీడాకారులు క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు .



# ఎంజేఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షునిగా కనుకు

**-ప్రధాన కార్యదర్శిగా గుణ సురేష్.. కోశాధికారిగా సంపత్**





**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)** – మాదిగ జర్నలిస్టు ఫోరం (ఎంజేఎఫ్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా కనుకు వెంకటేశ్వర్లు (ఆంధ్రప్రభ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం పట్టణాపరిధిలోని సూర్యాప్యాలెస్‌లో జరిగిన జిల్లా ప్రథమ మహాసభలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేడి గుణ సురేష్..(ఆంధ్రజ్యోతి), కోశాధికారిగా వాసాల సంపత్ (సాక్షి) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బొమ్మెర ముత్యం (వీ6 ఛానల్), దాట్ల రవీందర్ (సాక్షి టీవీ), కనుకు రమేష్, కోంద్రు శ్రీనివాస్ (మనం), పులిగుజ్జు వసంత్, జాయింట్ సెక్రటరీలుగా మెలుగూరి సందీప్, అరికెల వేణు (ఆంధ్రప్రభ), కొడారి వెంకటేశ్వర్లు(నవతెలంగాణ), తంబర్ల పుల్లారావు(ఐన్యూస్), తాండూరి శేఖర్, కొండా జంపన్న, కార్యవర్గ సభ్యులు అనుమలగుర్తి అబ్బురాం(ఏబీఎన్ ఆంధ్రజ్యోతి), ఇల్లెందుల దుర్గా(నమస్తే తెలంగాణ), రాజశేఖర్, బరిగెల భూపేష్, బండారి శేఖర్, సరికొండ ప్రసాద్‌లను ఎన్నుకున్నారు.

**-ఎంజేఎఫ్ కొత్తగూడెం డివిజన్ కమిటీ ఎన్నిక**

ఎంజేఎఫ్ కొత్తగూడెం డివిజన్ కమిటీ అధ్యక్షునిగా వాసాల శేఖర్ (సాక్షి) ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా తాంద్ర రాజ్‌కుమార్ (సూర్య), కోశాధికారిగా భాగం విద్యాసాగర్ (ఆంధ్రప్రభ), ఉపాధ్యక్షులుగా అంతడుగుల రాజశేఖర్ (సాక్షి), బరిగెల భూపేష్, చాపలమడుగు నర్సింహారావు, ఉప్పరి రాంచందర్, జాయింట్ సెక్రటరీగా చదలవాడ సూరి తదితరులు ఎన్నికయ్యారు.

**– మణుగూరు డివిజన్ కమిటీ..**

ఎంజేఎఫ్ మణుగూరు డివిజన్ కమిటీ అధ్యక్షునిగా కొడారి వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కనుకు రమేష్, గద్దల ఏడుకొండలు, ఇల్లెందుల సురేష్, ప్రధాన కార్యదర్శిగా పొడుతూరి ప్రసాద్, జాయింట్ సెక్రటరీగా ములకలపల్లి గోపినాథ్, బచ్చలకూర వెంకట్, గారపాటి సుధాకర్, కోశాధికారిగా మచ్చా సురేష్, ప్రచార కార్యదర్శిగా గొల్లపల్లి నరేష్, కార్యవర్గ సభ్యులుగా తోకల మోహన్‌రావు, మచ్చా ఫ ృథ్వీ, దానూరి శ్రీనివాస్, అవులూరి వంశీ, సత్రంపల్లి సారయ్య, లంజపల్లి ముత్యాలరావు, శంకర్, సాయికుమార్, నర్సింహారావులు ఎన్నికయ్యారు.

**– భద్రాచలం డివిజన్ కమిటీ..**

భద్రాచలం డివిజన్ అధ్యక్షులుగా పులిగుజ్జు వసంతరావు ఎన్నికయ్యారు. సెక్రటరీగా అరికెల వేణు,కోశాధికారిగా కొమ్ము శ్రీనులను ఎన్నుకున్నారు.

**: ఇల్లెందు డివిజన్ కమిటీ:**

ఎంజేఎఫ్ ఇల్లెందు డివిజన్ కమిటీ కన్వీనర్‌గా బొమ్మెర ముత్యం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# ఈసం సమ్మక్కకు విప్లవజోహార్లు



**- ఇల్లందు మాజీ మ్మెల్యే గుమ్మడి నర్సయ్య.**

గుండాల, సూర్య (మేజర్ న్యూస్) గుండాల మండలం కొడవటంచ గ్రామానికి చెందిన ఈసం సమ్మక్క ఆరోగ్యం బాగాలేక వైద్యం కొరకు హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆమె మరణ వార్త తెలిసిన వెంటనే సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా రాష్ట్ర నాయకులు, ఇల్లందు మాజీ శాసనసభ సభ్యులు గుమ్మడి నర్సయ్య కొడవటంచ గ్రామానికి చేరుకొని సమ్మక్క భౌతిక కాయానికి పూలమాల వేసి విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ ఈసం సమ్మక్క అతి చిన్న వయసులోనే ఆనాటి సిపిఐ( ఎంఎల్) విమోచన దళంలో చేరి భూమి,భుక్తి, విముక్తి కోసం పోరాడిన వీర వనిత అన్నారు. 1971లో దేశమంతటా ఎమర్జెన్సీ కొనసాగుతున్న కాలంలో మణుగూరు, ములుగు ప్రాంతంలో చంద్ర పుల్లారెడ్డి, రాధక్క ,రామ నర్సయ్య, కామ్రేడ్ బాటన్న, కొండన్న, దళంలో పనిచేశారని అన్నారు. బాటన్న దళంలో పనిచేస్తున్న ఈసం పగడయ్య అలియస్ భీమన్న, టింగన్న తో తన వివాహము జరిగిందని, ఈ దంపతులకు ఒక పాప జన్మించిన రెండు రోజుల్లో గుండాల మండలం శెట్టిపల్లి గ్రామం వద్ద పోలీసులతో జరిగిన హెూరాహెూరీ కాల్పుల్లో పాప మరణించిందని అన్నారు. 1980లో పార్టీ ఆదేశాల మేరకు జనజీవన స్రవంతిలో కి వచ్చారని, ఉమ్మడి నక్సలైట్ పార్టీ కీ,భీమన్న రెండు సార్లు గుండాల సర్పంచ్ గా ఎన్నికయ్యారన్నారు. సమ్మక్క 1987 ఎన్నికలలో గుండాల ఎంపిటిసిగా ఏకగ్రీవం అయ్యారని. మరో దఫా జరిగిన ఎన్నికల్లో సిపిఐ( యం ఎల్) ప్రజాపందా పార్టీ తరుపున ఎంపీటీసీగా గెలుపొందాన్నారు. సమ్మక్క మరణం భారత విప్లవోద్యమానికి తీరని లోటని, వారి కుటుంబానికి బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈశం శంకర్, సిపిఐ(ఎంఎల్) ప్రజాపందా కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి మాచర్ల సత్యం, మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, సిపిఐ(ఎంఎల్) ప్రజాపందా నాయకులు వాంకుడోత్ అజయ్ , కోదూరి జగన్, సనప కుమార్, వజ్జ ధర్మరాజ్, ఈసం సమ్మయ్య, ఈసం సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ సంక్రాంతి పండుగ ఆనందముగా జరుపుకోవాలి..

**డి యస్ పి.. యన్ వెంకటేష్**



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )** ప్రజలందరూ ఎంతో ఆనందముగా జరుపుకొనే బోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందముగా జరుపుకోవాలని పాల్వంచ డి యస్ పి. యన్ వెంకటేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలతో జరుపుకొనే తెలుగువారి పండుగ సంక్రాంతి భోగభాగ్యలతో జరుపుకోవాలని అన్నారు ఈ దిశలోనే కొడిపందేలు, పేకాట లాంటి జూదాలకు పాల్పడితే సహించేది లేదని చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ క్రమం లోనే స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రవికుమార్ జూదరులపై నిఘా పెంచారు

# ఎమ్మెల్యే కోరం, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి ని సన్మానించిన పద్మశాలి సంఘ నేతలు



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక పద్మశాలి నూతన భవనంలో ఆ సంఘ నేతలు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ పద్మశాలి సంఘానికి పూర్తిగా అండగా ఉంటామని, ఏ సమస్య వచ్చినా తమను కలిసి పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మాచర్ల రామచంద్రరావు, కార్యదర్శి ఊస కోయిల రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులు గంగుల రఘుబాబు, మంచి కట్ల శ్రీనివాస్, కందిగట్ల శ్రీనివాస్, ఆడపు శివ నారాయణ, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ బాస శ్రీనివాసరావు, నూతన ఉపాధ్యక్షులు గడదాసు నాగేశ్వరరావు, వెనగందుల రాజేశ్వరరావు, పెగడ రఘురాములు, మామిడి బిక్షపతి, కార్యదర్శి బోగసారయ్య, గౌరవ అధ్యక్షులు వెలగందుల నారాయణ, కోట సత్యనారాయణ శ్రీరాముల రామచందర్, ఆడెపు కుమార్ తదితరులు ఉన్నారు.



# ఆధ్యాత్మిక ఆచరణ వాది స్వామి వివేకానందుడు



**–కళాశాల సీపీడీసీ ప్రధాన కార్యదర్శి పులిగిల్ల మాధవరావు.**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానందుని 161వ జయంతి సందర్భంగా చరిత్ర,ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ పోలారపు పద్మ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి కళాశాల సీపీడి సీ ప్రధాన కార్యదర్శి పులిగిల్ల మాధవరావు ముఖ్యఅతిథిగా హాజరై కళాశాల ప్రాంగణంలో గల స్వామి వివేకానందుని విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం మాట్లాడుతూ స్వామి వివేకానందుడు చికాగో నగరంలో నిర్వహించిన సర్వమత సమ్మేళనంలో పాల్గొన్న తర్వాత యువత లక్ష్యాల పైనే మనవ మనుగడ ఆధారపడి ఉందనే విషయాన్ని గ్రహించి యువతను చైతన్య పరచడంలో వివేకానందుని ప్రసంగాలు ఉపన్యాసాలు రచనలు ద్వారా భారత కీర్తి శిఖరాలను మరొక్కసారి ప్రపంచానికి చాటి చెప్పారు. మానవసేవయే మాధవసేవ అనే ప్రబోధించిన ఆధ్యాత్మిక ఆచరణ వాది అని వివేకానందున సేవలను కొనియాడారు. అనంతరం చరిత్ర శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ జి. శేఖర్ మాట్లాడుతూ యువతకు స్ఫూర్తి కలిగించిన వివేకానందుని జన్మదినంను యువజన దినోత్సవంగా నిర్వహిస్తున్న వేళ ఎందరో మహనీయులకు ఆదర్శవాధి గా నిలిచిన మహెూన్నతుడు, తన గురువు జ్ఞాపకార్థం వివేకానందుడు ఏర్పాటుచేసిన రామకృష్ణ మిషన్ నేటికీ అనాధలు, అభాగ్యులు, పేదలకు చేస్తున్న సేవ ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జి శేఖర్, టి.రాజు ,వైస్ ప్రిన్సిపల్ ఎస్. బిందుశ్రీ ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ కె. కిరణ్ కుమార్, ఎస్. ఇంద్రాణి, బి.సరిత, టి .సురేందర్ , యస్. ఈశ్వర్, డి వెంకటేశ్వర్లు యువ కుమార్ పి. లక్ష్మణరావు, వై. సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద 161 వ జయంతి వేడుకలు



కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) – స్వామి వివేకానంద జయంతినీ పురస్కరించుకొని కొత్తగూడెంలో స్థానిక యంజి రోడ్డులోని గణేష్ టెంపుల్ వద్దనున్న, వివేకానంద విగ్రహానికి తెలంగాణ వినియోగ దారుల, సమాచార హక్కుల చైతన్య వేదిక, కొత్తగూడెం లయన్స్ క్లబ్ అధ్వర్యంలో శుక్రవారం పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంధర్భంగా వక్తలు ప్రసంగిస్తూ " స్వామి వివేకానంద అసలు పేరు నరేందర్ నాథ్ దత్త అని – ఆయన కలకత్తాలో 1863 లో జన్మించడం జరిగిందన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని భారత ప్రభుత్వం ప్రతీ యేటా జాతీయ యువజన వుస్థావాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. స్వామి వివేకానంద తన 30 వ యేటానే అమెరికా లోని చికాగో నగరంలో జరిగిన సర్వమత సమ్మేళనంలో ప్రసంగిస్తూ భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలల వ్యాప్తి చేయడం జరిగిందన్నారు. " కెరటం నాకు ఆదర్శం – లేస్తూ పడుతున్నందుకు కాదు., పడినా మళ్ళీ మళ్ళీ లేస్తున్నందుకు " అంటూ యువతను ఉత్తేజితులను చేయడం జరిగిందన్నారు. స్వామీ వివేకానంద అంటే ఒక ఆధ్యాత్మిక మూర్తి అని , తాత్విక శక్తి అని, ఆయన చెప్పిన ప్రవచనాలు ఎప్పటికీ సజీవంగా నిలిచి పోతాయన్నారు. స్వామీ వివేకానంద తన 39 వ యేటా, చిరుప్రాయంలో చనిపోయాడని అంటూ ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార హక్కు చట్టం కో ఆర్డినేషన్ కమిటీ మెంబర్ జూలూరి రఘుమాచారి, శ్రీనగర్ ఉప సర్పంచ్ లగడపాటి రమేశ్, లయన్స్ క్లబ్ కొత్తగూడెం అధ్యక్షులు షేక్ దస్తగిరిలతో పాటుగా చిట్టుమల్ల చంద్రశేఖర్, బొంకు పరమెష్, కోదూరి నాగేశ్వర్ రావు, సుందర్ లాల్ కోరి, ఎల్లయ్య, కూర శ్రీధర్, కొయ్యడ నగేష్, గుండపనేని సతీష్ , కాసార్ల గోవిందాచారి, దింగారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఉమెన్స్ డిగ్రీ కాలేజీ హాస్టల్‌లో ఖాళీ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేయాలి

**– తెలంగాణ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్న్యూస్) – సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీ హాస్టల్ లో అకౌంటెంట్ కేర్ టేకర్ ఖాళీగా ఉన్న పోస్టులన్నీ పేపర్ నోటిఫికేషన్ ద్వారా క్వాలిఫికేషన్ బట్టి ఉద్యోగాల భర్తీ నిర్వహించాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ డిమాండ్ చేశారు. గత 3 నెలలుగా సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీ హాస్టల్ లో ఒక కేర్ టేకర్ని ప్రిన్సిపాల్ కి సంబంధం లేకుండా అక్కడ హాస్టల్ వార్డెన్, ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ నికోలస్ ఇద్దరు కుమ్మక్కై అర్హతలు లేని వారిని నోటిఫికేషను లేకుండా ఉద్యోగ భర్తీ చేసుకున్నారని ఆరోపించారు. దీనిని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఇప్పుడు కూడా కాలేజీ హాస్టల్ లో అకౌంటెంట్ పోస్టు కూడా అకౌంటెంట్ రిజైన్ చేసిందన్నారు. ఆ పోస్టుని పబ్లిక్‌గా పేపర్ నోటిఫికేషన్ ద్వారా కాకుండా హాస్టల్ వార్డెన్ సొంత రిలేషన్ని ఉద్యోగంలోకి నేరుగా తీసుకోవడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఇలా అకౌంటెంట్ వార్డెన్ ఇద్దరు ఒకే క్యాస్ట్ సొంత రిలేషన్ వాళ్లు ఉండడంవల్ల అవినీతికి ఆస్కారం ఉందన్నారు. 9 సంవత్సరాలుగా పనిచేస్తున్న వార్డెన్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

## త్రివేణిలో స్వామి వివేకానంద జయంతోత్సవం




లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్)– స్థానిక లక్ష్మీదేవి పల్లిలో గల త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో స్వామి వివేకానంద జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ వివేకనందుని జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, వై.వి.సురేష్ , వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ప్రియాంకకి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన...ఎంపీఓల సంఘం





చుంచుపల్లి, సూర్య (మేజర్న్యూస్) – జిల్లాలోని మండల పంచాయతీ అధికారులు కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలకి ఎంపిఓల సంఘం ఆధ్వర్యంలో నాయకులు నూతన సంవత్సర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆ సంఘం జిల్లా పంచాయతీ అధికారి లక్కినేని లక్ష్మి రమాకాంత్, డివిజనల్ పంచాయతీ అధికారి కొత్తగూడెం రాజీవ్ కుమార్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలివారు. ఈ సందర్భంగా ప్రజాపాలన గ్రామసభల దిగ్విజయం, దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియ సంపూర్ణంగా పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని అభినందనలు, శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అందరూ మండల పంచాయతీ అధికారులు, కార్యదర్శులు ఇదే స్ఫూర్తితో ఉత్సాహంతో ఇంకా బాగా పనిచేసి జిల్లాను ముందుకు తీసుకువెళ్లి ఈసారి దేశవ్యాప్తంగా జరగబోవు అవార్డుల కార్యక్రమంలో ఎక్కువ అవార్డులు జిల్లాకు తీసుకొచ్చి జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓల సంఘం అధ్యక్షులు మన్నే శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ జీఎల్‌జె గాంధీ , సంఘ భాధ్యులు రామక్రిష్ణ, పి.వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, సునీల్‌కుమార్, నారాయణ, భూక్యా శ్రీను, గాంధీ, ఖాన్, తులసిరాం, వలి, లక్ష్మయ్య, రమణారావు, ఏవో పాల్గొన్నారు.

# అయోధ్య రామయ్యవారి అక్షింతల పంపిణి

చుంచుపల్లి, సూర్య (మేజర్న్యూస్) – అయోధ్య నుండి వచ్చిన రాముడి అక్షంతలు శ్రీ సీతారామచంద్ర దేవస్థానం నుండి జివిమాల్ మీదుగా బాబుక్యాంపు, పోస్ట్ ఆఫీస్ సెంటర్, మెయిన్ రోడ్‌లో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబుక్యాంపు సర్పంచ్ బాబురావు, సిపిఐ నాయకులు దుర్గరాసి వెంకన్న, ఆర్యవైశ్యులు వెచ్చ అశోక్, నాగేశ్వరావు, చందా మహేష్, సకిలం సురేష్, వెంకటేశ్వరరావు, దాచేపల్లి హరి, వీరాంజనేయులు, దాచేపల్లి పిచ్చయ్య, అవినాష్ గుప్తా, తమ్మిశెట్టి రమేష్, కులాల కతీతంగా ఆరిఫ్ ఖాన్, సత్తార్, తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డి పేదల సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తున్నారు : ఎమ్మెల్యే రాందాస్ నాయక్





వైరాసూర్యమేజర్ న్యూస్: వైరా నియోజకవర్గ కేంద్రం రైతు వేదిక భవనంలో నిరుపేద లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు ఆరు గ్యారంటీల పథకాన్ని అమలు చేసిందని ఉన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీ పథకాలను వంద రోజుల్లో అమలు చేస్తామని తెలిపారు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గ అభివృద్ధికి పది కోట్ల రూపాయల కేటాయించడం అభినందనీయమని అన్నారు ఆ నిధులను గ్రామాల అభివృద్ధికి కేటాయిస్తా మనీ తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు మండల అధికారులు పాల్గొన్నారు

## వాణి వివేకానంద విద్యాలయం లో స్వామి వివేకానందుని జయంతి వేడుకలు







**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా. వివేకానందుని జయంతి వేడుకలను స్థానిక వాణి వివేకానంద విద్యాలయం లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైరా ఎమ్మెల్యే మాలో త్ రాందాస్ నాయక్ తొలుత వివేకానందుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ చుండూరు కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామి వివేకానందుని బోధనలు,ఆచరణలు భారతీయ సమాజానికి శాంతి,సామరస్య తలను నేర్పాయని, ఆయన చూపిన మార్గం ఎల్లవేళలా అనుసరణీయం అన్నారు. కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు వైరా విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ బొర్రా రాజశేఖర్, మునిసిపల్ చైర్మన్ సూత కాని జైపాల్, పాఠశాల ప్రిన్సిపాల్ చుండూరు వాణి, సూర్యదేవర శ్రీధర్, మార్కెట్ కమిటీమాజీ చైర్మన్ బి డి కె రత్నం, శీలం వెంకట నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## లక్ష్యం ను సంపూర్ణంగా పూర్తి చేశాం

### డేటా ఎంట్రీ కి ప్రతీ ఒక్కరూ కృషి చేశారు

### జిల్లా అదనపు కలెక్టర్ మధుసూధన్ నాయక్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీ ని జిల్లాలో సంపూర్ణంగా పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ మధుసూధనా నాయక్ తెలిపారు. నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న ఆప్లికేషన్ డేటా ఎంట్రీ పనులను శుక్రవారం పరిశీలించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ల కు పలు సూచనలు చేశారు. దరఖాస్తులు తప్పులు లేకుండా చేశారా లేదా అని ప్రత్యేకంగా పరిశీలించారు. మండల స్పెషల్ ఆఫీసర్ తో పాటు మండల అధికారులతో ప్రత్యేక సమావేశం లో డేటా ఎంట్రీ గురించి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడారు....జిల్లాలో – 4,88,316 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. వీటిన్నంటిని ఆన్లైన్ లో నమోదు చేయించేందుకు జిల్లా కలెక్టర్ మండలాలకు ప్రత్యేకాధికారులు గా జిల్లా స్థాయి అధికారులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తప్పులు దొరలకుండా డేటా ఎంట్రీ పనులలో చేయించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 92 శాతం నమోదు పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. శనివారం ఉదయం కు లక్ష్యం ను పూర్తి చేస్తామని అన్నారు. జిల్లాకు గుర్తింపు వచ్చేలా ప్రతి అధికారి కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి రమణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే జమలారెడ్డి, తహసిల్దార్ అరుణ భాయి, మండల పంచాయతి అధికారి సిహెచ్ శివ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధుసూదన్ రావు, ఈజీఎస్ ఏపీవో సునీత, ఈసీ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాదినేని నిఖిత పుట్టినరోజు వేడుకలు

### కుట్టు మిషన్ నిత్యఅవసర సరుకులు పంపిణి.



**వైరాసూర్యమేజర్ న్యూస్:** వైరా మున్సిపాలిటీ అయిద వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత దుర్గాప్రసాద్ కూతురు చిరంజీవి మాదినేని నిఖిత (ఐర్లాండ్) పుట్టినరోజు వేడుకలు వాసవి మంటపం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరుపేద మహిళకు 7000 రూపాయలు అయిన కుట్టు మిషన్ ను 2000 రూపాయలు విలువైన నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేందర్ రావ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాదినేని సునీత మాట్లాడుతూ మా పాప పుట్టినరోజు సందర్భంగా నిత్యవసర సరుకులు పేద మహిళలకు అందించటం సంతృప్తిగా ఉందని ఆమె అన్నారు లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా పెనుగొండ ఉపేందర్ రావ్ సారధ్యంలో జిల్లాలోని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి క్లబ్ నెంబర్ వన్ లో ఉంచారని గత ఎనిమిది నెలల కాలంగా నిరుపేద మహిళలకు 50 కుట్టుమిషన్లు దివ్యాంగులకు ట్రై సైకిల్స్ 15 అందించామని నిరుపేదలను అభాగ్యులను ఆదుకోవడంలో వైరా లయన్స్ క్లబ్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని సునీత తెలిపారు. జీవన ఉపాధి కోసం క్లబ్బును సంప్రదించిన వారికి మాత్రమే కుట్టు మిషన్లు అందించామని తెలిపారు. నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడంలో లయన్స్ క్లబ్బు ముందు ఉంటుందని సునీతతెలిపారు క్లబ్ అధ్యక్షులు ఉపేందర్ రావ్ మాట్లాడుతూ ప్రతి మనిషికి సహాయపడటంలోనే మానవత్వం వెల్లి విరుస్తుందని ఈరోజు నిరుపేదలకు సహాయం అందించడంలో క్లబ్ ద్వారా సునీత ప్రసాద్ లను ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి క్లబ్ సభ్యులందరూ మాదినేని నిఖితకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య ట్రెజరర్ చింతలపూడి వెంకటేశ్వరరావు కొల్లా రాంబాబు మాదినేని దుర్గాప్రసాద్ పులికృష్ణార్జునరావు చెరుకూరు శ్రీనివాసరావు కొమిరిశెట్టి శ్రీధర్ కట్ల సురేష్ తాటికొండ రాము కోదండ రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు రాయపూడి వెంకటేష్ రంగా సత్యనారాయణ రంగా వాసవి వజ్జినేపల్లి సునీత మిట్టపల్లి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



## గేదెల ను తప్పించబోయి....... ?

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ రోడ్డు పై వస్తున్న గేదెలను తప్పించబోయి... ఆటో, స్కూటీ డీకొన్న ఘటన మండలం లో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఐదుగురు కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం కోదాడ నుంచి ఆటో నేలకొండపల్లి వస్తుంది.మండలం లోని పైనంపల్లి వద్దకు రాగానే... గ్రామానికి చెందిన గేదెలు రోడ్డు పై వస్తున్నాయి. అదే సమయంలో నేలకొండపల్లి నుంచి కోదాడ స్కూటీ పై వెళ్తున్న సత్యనారాయణ అనే వ్యక్తి ఎదురుగా వచ్చారు. దీంతో ఇరువురు కూడ గేదెలను తప్పించే క్రమంలో ఇరువురు ఢీకొన్నారు.ఈ ఘటన లో ప్రమాదవశాత్తు ఆటో పల్టీ కొట్టింది.దీంతో అందులో ఉన్న సూర్యాపేట జిల్లా లోని తురకగూడెం కు చెందిన రామయ్య, శౌరి, –నేలకొండపల్లి మండలం లోని గువ్వలగూడెం కు చెందిన షేక్ షాదీ.ఆటో డ్రైవర్ అచ్చిరెడి లతో పాటు స్కూటీ పై వస్తున్న సత్యనారాయణ కు తీవ్ర గాయాలయ్యాయి. హాస్పిటల్కు తరలించేందుకు 108 వాహనం జాప్యం కావడంతో అక్కడే పనిచేస్తున్న జాతీయ రహదారి నిర్మాణం సంస్థ అధికారులు కంపెనీకి చెందిన వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.



# మధిర లో జి.మెన్ రెడీమేడ్ షోరూం గొప్ప ప్రారంభం





## ప్రారంభోత్సవంలో పాల్గొన్న పలువురు కాంగ్రెస్ నాయకులు

మధిర :సూర్య (మేజర్ న్యూస్) మధిర పట్టణం లోని స్థానిక స్టేషన్ రోడ్ లో జి.మెన్ రెఢీ మెడ్ షోరూం శుక్రవారం ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మాజీ మార్కెట్ చైర్మన్ రంగా హనుమంతరావు మధిర మున్సిపల్ కౌన్సిలర్ కోనధ ని కుమార్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు మండల నాయకులు నిడమానూరు వంశీ పాల్గొన్నగా,వారిని జీ.మెన్ షోరూం యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రెఢీ మెడ్ ప్రపంచంలో కస్టమర్లకు నచ్చే విధంగా జి.మెన్ షోరూం నిర్వాహకులు ఈ స్టేషన్ రోడ్ లోఏర్పాటు చేశారని అన్నారు. సంక్రాంతి పండుగ అమ్మకాలుబాగా జరగాలని కోరుకుంటున్నమని తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్ మున్సిపల్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వర్లు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే జాంగిర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు టీవీ రెడ్డి. మాగం ప్రసాద్ సిద్ధంశెట్టి సందీప్ కోట డేవిడ్ షోరూం సిబ్బంది, తదితరులు, కొనుగోలుదారులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

# అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

జనవరి 12 రఘునాథపాలెం మండలం అయోధ్య రామ జన్మభూమి మందిర నిర్మాణ అక్షింతలు చిమ్మపూడి, కోయచలక, పాపటపల్లి లోని అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు స్వామి దేవస్థానం నందు శుక్రవారం గ్రామంలోని హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుగా వెల్లి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈనెల 22న అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా తర్వాత ఇంట్లో దీపాలు వెలిగించి, అక్షింతలను దేవుని వద్ద ఉంచి, కుటుంబసభ్యులపై చల్లాలని సూచించారు. గుడిలోని శ్రీ సీతారామాంజనేయ ఆలయంలో సాయంత్రం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకట్ నారాయణ, సైదులు, బిజెపి నాయకులు సంగిశెట్టి నరసింహారావు, నాగళ్ళ భద్రయ్య, అక్కినపల్లి వెంకటి, మల్లికార్జున్ రావు, దుంపటి లక్ష్మణ్, ప్రభాకర్ రావు, వెంకన్న, శంకర్, ఆలయ అర్చకుల గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి ల్యాబ్ టాప్ అందజేసిన సండ్ర

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిదిలోని గంగారం గ్రామానికి చెందిన రాచమల్ల రవికుమార్, నాగమణి దంపతుల కుమార్తె రాచమళ్ళ భవ్యశ్రీ ఫ్యాషన్ డిజైనింగ్ మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ విభాగంలో 62 ర్యాంకుతో జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం సీటు సాధించింది. ఉన్నత విద్య కోసం ల్యాబ్ టాప్ ను అందించాలని రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డిని కోరగా స్పందించిన బండి ల్యాబ్ ట్యాబ్ ను సండ్ర వెంకట వీరయ్యకు అందజేశారు. శుక్రవారం సత్తుపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో విద్యార్థిని రాచమల్ల భవ్యశ్రీ కి సండ్ర అందజేశారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య రాజ్యసభ్యులు బండి పార్దసారది రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు దొడ్డా శంకరరావు, సత్తుపల్లి టౌన్ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లూరి అంకమరాజు, గోగులముడి బాలాజి రెడ్డి, పట్టణ సోషల్ మీడియా అధ్యక్షులు పర్వతనేని వేణు, కొప్పుల అవినాష్, గడేపల్లి వెంకీ తదితులున్నారు.



# సి.పి ని కలిసిన ఎం.ఎల్.ఏ దంపతులు



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్** సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయిదయానంద్ విజయ్ కుమార్ దంపతులు నూతనంగా బాద్యతలు స్వీకరించిన ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని ,పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నియోజకవర్గంలోని పలు స్టేషన్ లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరుపై చర్చించినట్లు సమాచారం.

# జాతీయ యువజన సృజన ఆవిర్భావ దినోత్సవం




**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

వివేకానందుని 161 జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం , సృజన సాహితీ సమాఖ్య ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం సత్తుపల్లిలో ఘనంగా నిర్వహించారు. విశ్వశాంతి విద్యాలయం, సృజన సాహితీ సమాఖ్య ఆద్వర్యంలో సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్దులకు వివేకానందుని జీవిత చరిత్రపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు, యువతకు వివేకానందుని జీవితం ఆదర్శమన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానందుడన్నారు. అనంతరం పోటీల విజేతలకు బహుమతులు,భగవద్గీత పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సృజన నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, విశ్వశాంతి విద్యాలయం వ్యవస్థాపకులు పసుపులేటి నాగేశ్వరరావు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రఘునాథపాలెం పీర్లగుట్ట, దేగలేను గుట్టను సందర్శించిన మైనింగ్ శాఖ అధికారులు



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

జనవరి 12 ఖమ్మం జిల్లా, రఘునాథపాలెం మండలం హెడ్ క్వార్టర్ లో రఘునాథపాలెం, చింతగుర్తి, శివాయిగూడెం రెవిన్యూ పరిధిలో పీర్లగుట్ట, దేగలేను గుట్టల అక్రమ మట్టి తవ్వకాల గురించి హైదరాబాద్ హెడ్ ఆఫీస్ నుండి మైనింగ్ శాఖ అధికారులు వచ్చి ఈ మూడు గ్రామపంచాయతీ రెవిన్యూ లో అక్రమంగా లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వారని డ్రోన్ సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో హైదరాబాద్ మైనింగ్ శాఖ సబార్డినేట్ రామలింగయ్య, శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం మైనింగ్ ఆర్ఐ రాజారెడ్డి, మైనింగ్ సర్వేయర్ వెంకటేశ్వర్లు పాల్గొని సర్వే నిర్వహించారు ఈ సర్వేలో జిల్లా మైనింగ్ అధికారి అందుబాటులో లేకపోవడం వలన మండలంలో మైనింగ్ అధికారులు నిమ్మకు నిరేత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ఇకనైనా మట్టి మాఫియా పై మైనింగ్ అధికారులు దృష్టి సారించాలని మండల ప్రజలు కోరుతున్నారు ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మందా బుచ్చిబాబు ఈసర్వేలో పాల్గొన్నారు

# వైద్యం కోసం వచ్చి....హాస్పిటల్లోనే కుప్పకూలిపోయాడు

## ఖమ్మం తరలిస్తుండుగా మృతి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఆరోగ్యం సుస్తి చేసిందని... హాస్పిటల్ కు వచ్చాడు...వైద్యాధికారి గదిలోకి వెళ్లే క్షణంలోనే.... కుప్పకూలిపోయాడు... ఖమ్మం తరలిస్తుండుగా మార్గమధ్యలో మృతి చెందాడు. స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన ఏటుకూరి ముత్యాలరావు (30) అనే యువకుడు కు శుక్రవారం గ్యాస్ పట్టిందని, నొప్పిగా ఉందని...చూయించుకునేందుకు నేలకొండపల్లి లోని ప్రభుత్వ హాస్పిటల్ కు వచ్చాడు. అక్కడ తెలిసిన వారితో కూడ మాట్లాడి...సరదగా ఉన్నారు. వైద్యాధికారి గది వద్ద కు వెళ్లగానే ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే వైద్యులను పిలిపించి పరీక్షలు చేయించారు. డాక్టర్.శ్రావణ్ కుమార్ ఆద్వర్యంలో సీపీఆర్ ఇతరతా వెద్య సేవలు అందించారు. పరిస్థితి విషమించడంతో 108 ద్వారా ఖమ్మం కు తరలించారు. పరిస్థితి విషమించడంతో 108 ద్వారా ఖమ్మం కు తరలించారు.మార్గం మధ్యలోకి వెళ్ళగానే మృతి చెందాడు.

# అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**



జనవరి 12 రఘునాథపాలెం మండలం అయోధ్య రామ జన్మభూమి మందిర నిర్మాణ అక్షింతలు చిమ్మపూడి, కోయచలక, పాపటపల్లి లోని అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలకు స్వామి దేవస్థానం నందు శుక్రవారం గ్రామంలోని హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుగా వెల్లి ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈనెల 22న అయోధ్యలో రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా తర్వాత ఇంట్లో దీపాలు వెలిగించి, అక్షింతలను దేవుని వద్ద ఉంచి, కుటుంబసభ్యులపై చల్లాలని సూచించారు. గుడిలోని శ్రీ సీతారామాంజనేయ ఆలయంలో సాయంత్రం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకట్ నారాయణ, సైదులు, బిజెపి నాయకులు సంగిశెట్టి నరసింహారావు, నాగళ్ళ భద్రయ్య, అక్కినపల్లి వెంకటి, మల్లికార్జున్ రావు, దుంపటి లక్ష్మణ్, ప్రభాకర్ రావు, వెంకన్న, శంకర్, ఆలయ అర్చకుల గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

సూర్య

శనివారం 13 జనవరి 2024

# నేడే - పే బ్యాక్ ది సొసైటీ

# 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

## -వ్యవస్థాపకులు జంగం లక్ష్మణరావు

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

జనవరి 12 ఖమ్మం పే బ్యాక్ సొసైటీ & జంగం ఫ్యామిలీ క్యాలెండర్ ఆవిష్కరణ. "పే బ్యాక్ టు సొసైటీ" "జంగం కుటుంబ" సభ్యులతో సంయుక్తముగా రూపొందించబడిన ఈ కార్యక్రమంలో పే బ్యాక్ టు సొసైటీ & జంగం ఫ్యామిలీ సభ్యులతో 2024 నూతన సం!! ర క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమము ఖమ్మం కోర్ట్ ఎదురుగ ఉన్న తెలంగాణా ఏజెన్సీ పై నున్న గ్లోబల్ రిసీ స్టడీ హాల్ లో ది 13-01-2024 ఉ 11 గం.లకు ఏర్పాటు చేయనైనది. దీనికి రాష్ట్ర, జాతీయ అత్యుత్తమ ప్రతిభా అవార్డు గ్రహీత శ్రీ డా. వరికూటి సుబ్బారావు, తెలంగాణా హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు పల్లె నాగేశ్వరావు, ట్రాన్స్కో చీఫ్ ఇంజనీర్ పిల్లి బాలరాజ్ & ఆంధ్రా సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జంగం సంజీవరావు లతో ముఖ్య, విశిష్ట అతిధులు గా ఏర్పాటు చేసిన




ఈ కార్యక్రమం లో సొసైటీ & జంగం ఫ్యామిలీ సభ్యులైన ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులతో ఏర్పాటుచేయనైనది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా "ఈ దేశాన్ని ప్రపంచాన్ని మార్చాలంటే అత్యంత శక్తీవంతమైన ఆయుధం చదువు ఒక్కటే" అని డా బి ఆర్ అంబేద్కర్ పేర్కొన్నట్లు విద్య వైద్యం సామాజిక అంశాలపై చర్చించనున్నారు సభ్యులు అందరూ సకాలంలో హాజరై ఇదే మా ఆహ్వానం గా భావించి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు అని పే బ్యాక్ టు సొసైటీ స్థాపకులు & సభ్యులు జంగం లక్ష్మణ్ రావు, జమ్మి జైపాల్, జంగం కోటేశ్వరావు, నాగులపాటి శంకర్, చింతమాల నాగేశ్వరావు, చి హెచ్ కనకయ్య, డి. పుల్లయ్య జంగం చెన్నకేశవులు -సుదీర్, డా స్వర్ణకుమారి-రత్నాకర్, బి. మోహనరావు, జి సాయిబాబు, డా. కిరణ్ కుమార్, డా. శివకృష్ణ, ఎన్. రవీందర్, కందుల విజయ్, కొచ్చెర్ల శ్రీనివాస్, రత్నరాజ్, పి. శ్రీనివాస్ తదితరులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# జాతీయ యువజన సృజన ఆవిర్భావ దినోత్సవం



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

వివేకానందుని 161 జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం, సృజన సాహితీ సమాఖ్య ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం సత్తుపల్లిలో ఘనంగా నిర్వహించారు. విశ్వశాంతి విద్యాలయం, సృజన సాహితీ సమాఖ్య ఆద్వర్యంలో సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్దులకు వివేకానందుని జీవిత చరిత్రపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు, యువతకు వివేకానందుని జీవితం ఆదర్శమన్నారు. భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానందుడన్నారు. అనంతరం పోటీల విజేతలకు బహుమతులు, భగవద్గీత పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సృజన నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, విశ్వశాంతి విద్యాల యంవ్యవస్థాపకులు పసుపులేటి నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ యువజన దినోత్సవం



**ఎర్రుపాలెం. సూర్య మేజర్ న్యూస్ :-**

స్థానిక గ్రంథాలయ ఆవరణంలో కిండ్లీ రూరల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్స వాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానందుని చిత్రపటానికి వేసినారు. మిఠాయిలు పంపిణీ చేశారు. స్వామి వివేకానంద ని జన్మదినోత్సవాన్ని జాతీయ యువజన దినోత్సవం గా పేర్కొనవటం గొప్ప విశేషమని సొసైటీ అధ్యక్షురాలు వి. అనుష పేర్కొన్నారు. యువతి యువకులు సరైన మార్గంలో నడిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. నేటి యువత చిన్న కారణాలకే పెద్ద నిర్ణయాలు తీసుకొని వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు అన్నారు. యువత చెడు అలవాట్లకు లోను కాకుండా ఉన్నత శిఖరాల వైపు వెళ్లే అందుకు జ్ఞానాన్ని సమపాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు సత్యనారాయణ కనకవెల్లి , నాగరాజు,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో యువకుడు మృతి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలం మండాల పాడులో విషాదం నెలకుంది. మండాలపాడు గ్రామానికి చెందిన గాయం శివ గోపి(28) లారీ డ్రైవర్ గుండెపోటుతో మృతి చెందాడు. వేంసూరు మండలంలో గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల్లో లారీ డ్రైవర్ గా పని చేస్తుండగా హఠాత్తుగా గుండెపోటు రావడంతో మృతి చెందాడు. మృతుడికి భార్య నాగమణి, కొడుకు హరికృష్ణ, కూతురు గాయత్రి, ఉన్నారు. శివ గోపి హఠాన్మాణంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నే రుగా వినిపిస్తున్నారు. మండలపాడు గ్రామంలో విషాదఛాయలనుకున్నాయి.

## ఘనంగా జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతి

### - ఖమ్మం జిల్లా జెఎస్ఎస్ డైరెక్టర్ వై. రాధాకృష్ణ

**సూర్య మేజర్ న్యూస్ :-**



జనవరి 12 ఖమ్మం నగరం జాతీయ యువజన దినోత్సవం స్వామి వివేకానంద జయంతి పురస్కరిం చు కొని ఖమ్మం ముస్తఫానగర్ జెఎస్ఎస్ సెంటర్ నందు ఉచిత వృత్తి నైపుణ్య శిక్షణ పొందుతున్న లబ్ధిదారులతో డైరెక్టర్ మాట్లాడుతూ యువత యొక్క పాత్ర దేశానికి పురోగాభివృద్ధి ఎంతో తొడ్పాటును అందిస్తుంది అనుటలో ఇలాంటి సందేహం లేదన్నారు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మాట్లాడుతు ఈయన భారతదేశ ఔన్నత్యాన్ని దశదిశలా చాటిచెప్పిన మహెూన్నత మూర్తి యువతకు ఆదర్శవంతుడు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ప్రజలందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెఎస్ఎస్ డైరెక్టర్ వై. రాధాకృష్ణ, స్టాఫ్,రిసోర్స్ పర్సన్స్,జాస్మిన్,అరుణ,అనిత,లక్ష్మి రజియా, ప్రశాంతి రసూల్ బీ,చంద్రకళ,చాందిని, లబ్ధిదారులు పాల్గొన్నారు

# మిరప తోటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలం లోని గోపాలరావుపేట గ్రామం లో శుక్రవారం మిరప పంట ను క్షేత్ర స్థాయిలో రాష్ట్ర ఉద్యాన యూనివర్సిటీ, కృషి విజ్ఞాన్ కేంద్ర (కె వీ కె )శాస్త్రవేత్తలు మరియు సంబంధిత అధికారులు పరిశీలించి ప్రస్తుతం మిరప లో ఉన్న తెగుళ్ళు, చీడ పురుగులు తద్వారా తగ్గిన దిగుబడు ల గురుంచి రైతులను అడిగి తీసుసుకున్నారు. అలాగే ప్రస్తుత పరిస్థితి లో మిరప సాగు లో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఎరువుల యాజమాన్యం పురుగు మందుల పిచికారీ పై రైతులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉద్యాన యూనివర్సిటీ శాస్త్రవేత టి.సురేష్ రావు, కేవికే శాస్త్రవెత్త కె.రవికుమార్, ఉద్యాన శాఖ డి. డి.వేణుగోపాల్, వ్యవసాయ శాఖ డి.డి.మోహన్ రెడ్డి,పాలేరు %ఖుఋ ం%. విజయ్ చంద్ర, పాలేరు ఉద్యాన అధికారి పి.అపర్ణ, కూసుమంచి వ్యవసాయ శాఖ అధికారి వాణి మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# సెంట్ ఆన్స్ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు..



**ఎర్రుపాలెం**

**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-**

బనిగండ్లపాడు సెంటెన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా శుక్రవారం విద్యార్థులు రంగవల్లి కార్యక్రమం నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సిస్టర్ ఫాతిమా చేతుల మీదుగా బహుమతులు అందించారు. సందర్భంగా సంక్రాంతి శుభాకాంక్షలు ప్రతి ఒక్క తల్లి దండ్రులకు, విద్యార్థులకు సిస్టర్ ఫాతిమా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# చైతన్య టెక్నో స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు:

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**



స్థానిక గుడిపాడు రోడ్ లోని చైతన్య టెక్నో స్కూల్ లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా బాలికలకు ముగ్గుల పోటీలు, బాలురకు డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. సంక్రాంతి సంప్రదాయపు ఉత్సవంలో భాగంగా ప్రదర్శించిన గంగిరెద్దు విన్యాసము, కోడి పందేలు, భోగి మంటలు, కోలాటం విద్యార్థులను విశేషంగా అలరించాయి.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి , కౌన్సిలర్లు మందపాటి పద్మజ్యోతి, దూళిపాళ రాంబాబులు హాజరై విజేతలకు బహుమతులు అందజేసి,మాట్లాడుతూ దక్షిణ భారత దేశపు సంస్కృతిని ఇనుమడింప చేసే సంక్రాంతి ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వై.మురళీ కృష్ణ, డైరక్టర్లు ఆర్.సుజాత, ఆర్. రాకేష్, ఎం.రవి కుమార్, జి. ఏసుబాబు, వై. ఉష తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయంలోని కూలిపోయిన పాత బ్లాక్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్





**ఖమ్మం, జనవరి 12: సూర్య మేజర్ న్యూస్.**

జిల్లా గ్రంథాలయంలోని పాత బ్లాకు శుక్రవారం ఉదయం 9.30 గంటల ప్రాంతంలో కూలిపోయినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సంఘటన స్థలాన్ని కలెక్టర్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రంథాలయ భవనంలోని ఒక బ్లాకు కూలిన సంఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. ఇట్టి విషయమై వదంతులను ప్రజలు నమ్మవద్దని ఆయన అన్నారు. నష్టం ఎలా, ఎంతమేర జరిగింది ఇంజనీర్లతో అంచనా వేస్తామని, కాబట్టి ఇట్టి ప్రక్రియ జరుగు వారం రోజులపాటు గ్రంథాలయ ప్రాంగణానికి పాఠకులు, వారి భద్రత దృష్ట్యా ఎవరూ రావద్దని కలెక్టర్ తెలిపారు. ఈ వారం రోజుల పాటు పాఠకులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన అన్నారు. కూలిపోయిన బ్లాక్, దానికి ప్రక్కనే ఉన్న పాత భవనం అంతా కూల్చివేసి, నూతన నిర్మాణం చేపడతామన్నారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నూతన భవన నిర్మాణానికి అంచనాలు రూపొందించి, పిల్లలకు మంచి భవన నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. సంఘటన సమయంలో గ్రంథాలయంలో గత సంవత్సరం రూ. 25 లక్షలతో నిర్మించుకున్న నూతన రీడింగ్ బ్లాకు లో సుమారు 150 మంది పాఠకులు ఉన్నారని, కూలిన పాత బ్లాకు వాడకంలో లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని కలెక్టర్ అన్నారు. పాత భవనం కూలిన దృష్ట్యా, క్రొత్త బ్లాకుపై ప్రభావం గురించి ఇంజనీర్లతో తనిఖీ చేయిస్తామన్నారు. ప్రజలు, కవరేజీ కోసం పాత్రికేయులు కూలిన భవనం దగ్గరకు వెళ్లి, ప్రమాదం తెచ్చుకోకూడదని ఆయన అన్నారు. చుట్టూ బ్యారికెట్లు ఏర్పాటుచేసి, రక్షణా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో పాత భవనం కూల్చివేత, వ్యర్థాల తొలగింపు ప్రక్రియ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, గ్రంథాలయ కార్యదర్శి మంజువాణి, ఇఇ లు కృష్ణలాల్, నాగశేషు, ఉమామహేశ్వర రావు, టౌన్ ఏసీపీ హరికృష్ణ, అధికారులు తదితరులు ఉన్నారు.

# రైతులకు ఆర్థిక చేయుతనందించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించాలి

## – జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్






**ఖమ్మం, (సూర్య బ్యూరో)**

రైతలకు ఆర్థిక చేయూతనందించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించాలని జిల్లా పరిషత్ చ్కెర్మన్ లింగాల కమలరాజు అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చ్కెర్మన్ లింగాల కమలరాజు అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఎజెండా అంశాలుగా సమీక్షించారు. ఈ సందర్భంగా చ్కెర్మన్ మాట్లాడుతూ, వర్షాభావ పరిస్థితుల వల్ల ఆశించిన మేర పంట దిగుమతులు రానందున, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ యాసంగి కాలానికి 2023-24కు సంబంధించి 1,66,319, ఎకరాల విస్తీర్ణంలో వివిధ పంటలు వేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందని, తదనుగుణంగా ఇప్పటి వరకు 10,698-వరి, 24,506-మొక్కజొన్న, 1055-పెసర మొత్తంగా 37 వేల 149 ఎకరాలలో పంటసాగు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో రైతులకు అవసరమైన 39, వేల 411 మెట్రిక్ టన్నుల వివిధ రకాల ఎరువులను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. 2023 సంవత్సరానికి గాను జిల్లాలో 20,370 క్వింటాళ్ళ వివిధ రకాల పచ్చిరొట్ట విత్తనాలు, (19078-జీలుగు, 339-పిల్లిపెసర, 952-జనుము) 65 శాతం రాయితీపై రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతుబంధు పథకం కింద యాసంగి-2023 నందు 1,30,533 మంది రైతులకు రూ.41.72 కోట్ల రూపాయలను అందించడం జరిగిందన్నారు. రైతుభీమా పథకం క్రింద 2023-24 పాలసీ సంవత్సరానికి గాను 287 క్లైములకు గాను రూ.14.35 కోట్ల రూపాయలను నామినీలకు అందించడం జరిగిందన్నారు. పంట రుణమాఫీ క్రింద ఇప్పటి వరకు 1,11,692 మంది రైతులకు 510.63 కోట్ల రూపాయలను అందించడం జరిగిందన్నారు. వానాకాలం-2023కు సంబంధించి 231 కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 67,113 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందన్నారు. జిల్లాలో టటతువేదికల ద్వారా పంట సస్యరక్షణ, ముందస్తు వరిసాగు, పచ్చిరొట్ట ఎరువుల వినియోగం వలన కలిగే లాభాలు, ఇతర అంశాలపై వారానికి రెండుసార్లు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి జిల్లాలో గౌతమి జిల్లా సమాఖ్య,20 మండల సమాఖ్యలు,1,018 గ్రామ సమాఖ్యలు, 25,049 స్వయం సహాయక సంఘాలు, 2,61,361 స్వయం సహాయక సంఘ సభ్యులు ఉన్నారు. బ్యాంకు లింకేజి క్రింద 16,642 గ్రూపులకు గాను రూ.931.68 కోట్ల లక్ష్యానికి గాను రూ.723.01 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గ్రామీణ నూతన దుకాణాల సముదాయం క్రింద రూ.71.13 కోట్లతో 7491 నూతన దుకాణాల సముదాయాలు ఏర్పాటు చేయడమైనది. 2023-24 సంవత్సరమునకు గాను 11 మండలాల్లో 51 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి స్వయం సహాయక సంఘాల ద్వారా 3348 మంది రైతుల నుండి 2,35,958 క్వింటాల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 1,91,103 వివిధ రకాల పింఛన్ల క్రింద 4435.82లక్షల రూపాయలు ఆసరా పించన్లు చెల్లించడం జరిగిందన్నారు. సమావేశంలో వైరా శాసనసభ్యులు మాలోతు రాందాసు నాయక్ మాట్లాడుతూ, అధికారులు రైతుల అవసరాలను గుర్తించి వారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. ఆసరా పించన్లకు సంబంధించి భర్త పింఛను పొందుతూ మరణిస్తే, అతని భార్యకు పించను అందించడంలో త్వరితగతిన అందేలాచర్యలు తీసుకోవాలన్నారు.సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టారాగమయి దయానంద్ మాట్లాడుతూ, రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. సమావేంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి.ఆప్పారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మళ, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా?బి.మాలతి, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, మైన్స్ శాఖ ఎడి.సంజయ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పీటిసీలు, ఎం.పి.పిలు, తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీలు ప్రారంభం



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్.**

మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండాలో శుక్రవారం ఏడు మండలాల స్థా యి వాలీబాల్ పోటీ లు ప్రారంభమ య్యాయి. ఈ పోటీలను ఎస్ఐ బాదావత్ రవి ప్రారంభించారు. సంక్రాంతి పర్వది నాన్ని పురస్కరించుకొని ఈ పోటీలను నిర్వహి స్తున్నారు. ఈ సంద ర్భంగా ఎస్సై రవి మాట్లాడుతూ క్రీడలు శారీరిక, మానసిక ఉల్లాసానికి, సమైక్యతకు దోహదపడతాయన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

# కూరగాయల మార్కెట్ రిటైల్ షాప్ ఓనర్స్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**



స్థానిక రిటైల్ కూరగాయల మార్కెట్ లో రిటైల్ షాపు ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో జరిగిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహు మతుల ప్రదానోత్సవంలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రిటైల్ మార్కెట్ అసోషియేషన్ అధ్యక్షుడు ఫజల్,మాజీ అధ్యక్షుడు నాళం నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ అబ్దుల్ రషీద్,గోపిశెట్టి నాగేశ్వరరావు,నల్లగట్ల వెంకటేశ్వర్లు,తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు....

# అక్రమ మట్టి తవ్వకాలు జరిపే వారిపై కఠిన చర్యలు



**ఏన్కూర్ సూర్యమేజర్ న్యూస్)**

అక్రమ మట్టి తవ్వకాలు జరిపే వారి పై కఠిన చర్య లు తీసుకుంటామని మం డల తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు అన్నారు. మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామంలో అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు అందటంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఎస్సై బాదాబత్ రవి, ఆర్ ఐ నవీన్ కుమార్, సర్వేయర్ గుల్వేశ్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఆ సమయంలో అక్కడ ఎలాంటి లారీలు గానీ జెసిబి లు గాని లేవు, ప్రతిరోజు రాత్రివేళ ఆ గ్రామంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని తహసిల్దార్ తెలిపారు. అక్రమ మట్టి తవ్వకాలు జరిపే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సంఘటన స్థలంలో లారీలు కానీ జెసిబి లు గాని కనిపిస్తే వెంటనే సీజ్ చేయాలని తహసిల్దార్ పోలీసులకు తెలిపారు. అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో జెసిబి, టిప్పర్ల యాజమానులతో తాసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు సమావేశం నిర్వహించి అక్రమ తవ్వకాలు జరిపినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నాలుగు ఏండ్ల నాటి సమస్యకు నెలరోజుల్లో పరిష్కారం

## - ఎన్నికలలో కాలనీవాసులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సురేష్ నాయక్





**సూర్య మేజర్ న్యూస్ ఖమ్మం రూరల్**

ఖమ్మం రూరల్ మండలంలో పెద్దతండ వరంగల్ క్రాస్ రోడ్డు ప్రాంతంలో ప్రజల పలు సమస్యలు రోజు రోజుకు కళ నెరవేరుతుంది, ఈ సమస్య రోజులదో నెలలలోది కాదు.. గత నాలుగు ఏండ్ల నాటిది. అది కూడా విద్యుత్ సరఫరా స్తంభాన్నిది. ఎక్కడో శివారులో ఉండి పట్టించుకోవడం లేదేమో అనుకోవచ్చు. ఖమ్మం-సూర్యాపేట రాష్ట్రీయ రహదారికి కూత వేటు దూరంలో ఉండి కూడా సమస్య అలాగే ఉండిపోయింది. దానికి ఎన్నికలలో పాలేరు అసెంబ్లీ కాంగ్రెస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ భూక్య సురేష్ నాయక్ కాలనీవాసులకు ఇచ్చిన మాట ప్రకారం ఎట్టకేలకు పరిష్కారం లభించింది. వివరాల్లోకి వెళ్తే పెద్దతండా, ఏదులాపురం పంచాయతీలోని వార్త కార్యాలయం పక్కన విద్యుత్ స్తంభం ఒంగి పోగా.. అధికారులు దానికి సపోర్ట్ మరో స్థంబాన్ని ఉంచారు. ఇది చైతన్యనగర్ కాలనీలోకి వెళ్లే మార్గానికి అడ్డుగా ఉండటంతో వారు మాజీ ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి తీసుకువెల్లిన పరిష్కారం కాలేదు. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికలలో ఓటును అభ్యర్థించాడానికి వెల్లిన సురేష్ ను కాలనీవాసులు సమస్య పరిష్కారం చేపించాలని కోరారు. దీనిపై అతను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గెలుపొందగానే చేపిస్తానని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం పంచాయతీ విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేపించాడు. ఇందుకు సహకరించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు బైరు హరినాథ్ బాబు భూక్య సురేషానాయక్ శేషురెడ్డి కు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్లోబల్ రెయిన్బో పాఠశాల విద్యార్థుల విజ్ఞాన విహారయాత్ర.....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండల కేంద్రంలో గల గ్లోబల్ రెయిన్బో పాఠశాల లోని విద్యార్థులు విజ్ఞాన విహారయాత్రలో భాగంగా నేలకొ ండపల్లి మండలంలో గల బౌద్ధ స్తూపాన్ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశి ంచి పాఠశాల కరస్పాండెంట్ ఎండి ఏర్షద్ అహ్మద్ మాట్లాడుతూ విజ్ఞాన విహార యాత్ర వలన ఆనందమే కాకుండా విజ్ఞానాన్ని కూడా పెంపొ ందించుకోవాలని అన్నారు. అలాగే బౌద్ధ స్తూపం గురించి వివరిస్తూ ఇది దక్షిణ భారతదేశంలోని పెద్దదని దీనిని రెండవ శతాబ్దంలో తూర్పు చాళుక్యులు పశ్చిమ చాళుక్యుల కాలంలో బౌద్ధ మతానికి చెందినవారు ఇక్కడ ధ్యానం చేసుకునేందుకు వీలుగా స్థూపాన్ని నిర్మించినట్లు ఆనవాళ్లు ఉన్నాయని బౌద్ధ స్తూపం యొక్క విశేషాలు విద్యార్థులకు తెలియజేశారు. ఈ బౌద్ధ స్తూపం యొక్క విశేషాలను ప్రతి ఒక్కరు తెలుసుకొని మిగతా మీ మిత్రులందరికీ తెలియచేయాలని సూచించారు . ఈ విహారయాత్రలో భాగంగా విదా ్యర్థులు ఆటపాటలతో ఆనంద డోలికలలో తేలి ఆడారు. ఈ కార్య్ర కమంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ పాఠ శాల ఇంచార్జ్ పాపారావు ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తాత ముత్తాతల నుంచి కాంగ్రెస్ పార్టీని వీడని కుటుంబం

## -బచ్చలకూరికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా పదవి ఖాయం అని గుసగుసలు
## -తాత కాంగ్రెస్,తండ్రి సర్పంచ్,తనయుడు మండల అధ్యక్షుడు కొరకై
## -అధిష్టానం ఎవరిని మండల అధ్యక్షుడుగా ఎంపిక చేస్తుందో చూడాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఎన్నో ఏళ్లుగా నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో నామినేట్ పదవులతో పాటు ఖాళీగా ఉన్న పార్టీ పదవులను కూడా భర్తీ చేసే యోచనలో అధిష్టానం ఉన్నట్లు సమాచారం. మండల ంలోని కోరట్లగూడెం గ్రామానికి చెందిన నాగరాజు ది తాత ముత్తాతల నుండి కాంగ్రెస్ కుటుంబం.కొన్ని సంవత్సరాల క్రితం తండ్రి మైసయ్య గ్రామ సర్పంచిగా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచి పరిపాలించాడు.తాత ముత్తాతల నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న కుటుంబంలో విద్యార్థి దశ నుండి చురుకుగా పాల్గొంటున్న నాగరాజు ఎన్ ఎస్ యుఐ నాయకుడిగా విద్యార్థుల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర నాగరాజు ది. అనంతరం మండల గాంధీ పదం కన్వీనర్ గా,మండల సేవాదళ్ కన్వీనర్ గా, పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ గా అనేక పదవులు నిజాయితీతో నిర్వహించిన నాయకుడు. ఎన్ని కష్టాలు ఎదురైనా నిరంతరం పార్టీ కోసం శ్రమించిన శ్రామికుడు. కాంగ్రెస్ పార్టీ కష్టాల్లో ఉన్నపుడు జెండాను భుజాన వేసుకొని అధిష్టానం ఇచ్చిన పిలుపులో భాగస్వామ్యం అయ్యేవాడు.అనేక విషయాల్లో పోలీసు నిర్బంధాలను ఎదుర్కొన్న వ్యక్తి.ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నా అంటూ ప్రత్యక్షమయ్యే వ్యక్తిత్వం కలవాడు. దివంగత మాజీ మంత్రి రామిరెడ్డి వెంకటరెడ్డి కి ప్రియ శిష్యుడిగా పేరు తెచ్చుకున్న నాగరాజు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాయల నాగేశ్వరరావు,పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ తో సన్నిహిత సంబంధాలు కలిగిన వ్యక్తి. వారి అడుగలో అడుగువేస్తూ పార్టీ కోసం తను చేస్తున్న సేవ ఎలకట్టలేనిది. 2018 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి గెలుపు కోసం ఎనలేని కృషి చేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపులో నాగరాజు కీలక పాత్ర పోషించారు.పలువురు నాయకులు కూడా బచ్చలకూరికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.కాంగ్రెస్ పార్టీలో కమిట్ మెంట్ కలిగిన నాగరాజు కు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అనుకు ంటున్నట్లు తెలుస్తుంది.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**ఖమ్మం :సూర్య మేజర్ న్యూస్...**

మామిల్లగూడెం రామాలయం సెంటర్లో మామిల్లగూడెం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సుహాస్ జువెలరీస్ వైరా రోడ్డు ఖమ్మం వారి సౌజన్యంతో రంగవల్లుల పోటీలు ఘనంగా నిర్వహించారు. మామిళ్లగూడెం బ్రాండ్ పురం ప్రాంతాలలోని వనితామణులు ఎంతో ఉత్సాహంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా జిల్లా గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్ విచ్చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం ముగ్గులు వేసిన వనితలకు అందరికీ పార్టిసిపేషన్ గిఫ్ట్ ఇచ్చి మొదటి ద్వితీయ తృతీయ బహుమతి లే కాకుండా ప్రత్యేక బహుమతులుగా 10 బహుమతులను అందజేసి వనితలను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మెడికల్ కమిటీ చైర్మన్ కడవెండి శ్రీనివాస్ , జిల్లా వాసవి క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ గోళ్ల రాధాకృష్ణమూర్తి, మాశెట్టి వరప్రసాద్, డివిజన్ కార్పొరేటర్ లు దుద్దుకూరి ఉష వెంకటేశ్వరరావు, శరత్, మంకాల మల్లేశ్వర్, కూర శ్రీనివాస్ , ఊటూరి లక్ష్మీ నరసింహారావు, పుల్లారావు, కుమ్మరి కుంట శ్రీనివాసరావు, తెలుకుంట్ల ధనంజయరావు, క్లబ్బుల కార్యవర్గాలు దాచేపల్లి రామకృష్ణారావు, గోళ్ల నాగమణి, మోటమర్రి రజిని , వేముల శ్రీనివాసరావు, కూడా బేబీ రాణి, దాచేపల్లి సునీత, తుమ్మలపల్లి రవీందర్, ఊటూరు పద్మ, బుద్ధ శ్రీదేవి, ఊట్కూర్ రవికాంత్, ప్రచారంగారావు, గుండా కోటేశ్వరరావు తదితర క్లబ్ సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వేటర్నిటీ ఫోరం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్

**సూర్య మేజర్ న్యూస్**

టీఎన్జీఓ అనుబంధ వేటర్నిటీ ఫోరం క్యాలెండర్ ను టీఎన్జీఓ సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు షేక్.అఫ్జల్ హసన్,ఆర్.వి.ఎస్. సాగర్ మరియు వేటర్నిటీ శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ వేణు తో కలిసి నూతన సంవత్సర 2024 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. శుక్రవారం వేటర్నిటీ శాఖ ఫోరం అధ్యక్ష,కార్యదర్శులు జీవన్ బాబు,డి.వి. సత్యనారాయణ ల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ ఆవిష్కరణ కార్యక్రమం లో టీఎన్జీఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను,రాష్ట్ర కార్యదర్శి జి.వి.ఎస్. ప్రసాద్,కల్లూరు యూనిట్ ప్రెసిడెంట్ సువర్జన్ పాల్,ఫోరం ఉపాధ్యక్షులు వల్య నాయక్,కార్యవర్గ సభ్యులు సామా నవీన్,బి .కొండల రావు,ఎన్. వెంకటేశ్వర్లు,టి.విజయ రాణి,బి.నాగరాజు, రవి కృష్ణ, నాగేందర్, మల్లీశ్వరి,రాధాకృష్ణ, సువర్చలదేవి, మన్సూర్, రఫీ,ఇమ్రాన్ ఖాన్,మురళి, మనిదీప్ పాల్గొన్నారు.కూలిన లైబ్రరీని సందర్శించిన అఫ్జల్ హసన్. ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ వద్ద ఉన్న జిల్లా లైబ్రరీ ఓల్డ్ ఓల్డ్ బిల్డింగ్ శుక్రవారం కుప్పకూలిన ఘటన స్థలాన్ని టీఎన్జీఓ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు అఫ్జల్ హసన్,ఆర్.వి.ఎస్. సాగర్ లు సందర్శించారు.శిథిలవస్థలను వారు పరిశీలించారు.ఘటన కు సంబంధించిన వివరాలను లైబ్రరీ ఫోరం అధ్యక్ష,కార్యదర్శులు రాజు,ఇమాం లను అడిగి తెలుసుకున్నారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అదే స్థలం లో తాత్కాలిక బిల్డింగ్ ను నిర్మించేందుకు, జిల్లా మంత్రి వర్యులు రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారిని, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారిని,రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అఫ్జల్ హసన్ తెలిపారు.అదేవిధంగా జిల్లా కలెక్టర్



వి.పి.గౌతమ్ గారి కి తాత్కాలిక భవనకేటాయి ంచవలసినదిగా టీ ఎన్ జీ ఓ యూనియన్ ద్వారా జిల్లా కలెక్టర్ గారి దృష్టికి కూడా తీసుకెళ్తామని చెప్పారు.అఫ్జల్ హసన్ వెంట జిల్లా సెక్రెటరీ ఓర వీ ఎస్ సాగర్ ,సంఘం రాష్ట్ర నాయకులు నందగిరి శ్రీను,ప్రసాద్ జిల్లా బాధ్యులు పాల్గొన్నారు...

# అర్ధ సెంచరీతో అదరకొట్టిన లక్ష్మీ ధరన్




## -ఉత్కంఠ భరితంగా సాగిన లక్ష్మీపురం క్రికెట్ టోర్నమెంట్

బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్) - మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో జరుగుతున్న సతీష్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ కప్ -2024 టోర్నమెంట్లో మండల కేంద్రమైన బూర్గంపాడుకు చెందిన అంబేద్కర్ గ్రీన్ లెవెన్ క్రికెట్ జట్టు సభ్యుడు తోకల లక్ష్మీధరన్ అర్ధ సెంచరీతో అదరగొట్టాడు. శుక్రవారం ముత్యాలమ్మ11(రెడ్డిపాలెం),అంబేద్కర్ గ్రీన్ 11(బూర్గంపాడు) జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచిన రెడ్డిపాలెం జట్టు బౌలింగ్ చేపట్టింది.మొదట బ్యాటింగ్ చేసిన అంబెద్కర్ గ్రీన్ 11(బూర్గంపాడు) జట్టు తన నిర్ణీత 10 ఓవర్లలో 4 వికెట్స్ నష్టానికి 105 పరుగులు సాధించింది. కాగా ఈ జట్టులో తోకల లక్ష్మీధరన్ 28 బంతుల్లో 53 పరుగులు చేసి తన సత్తాను మరోసారి చాటా డు. కాగా 28 బంతుల్లో నాలుగు సిక్సులు, మూడు పోర్స్ సహాయంతో లక్ష్మీ ధరన్ 53 పరుగులు సాధించాడు. అలాగే జట్టులో రేవంత్ 19 పరుగులు, వినయ్ 15 పరుగులు, జట్టు కెప్టెన్



రాజేష్ 6పరుగులతో సాధించారు. అనంతరం 106 పరుగుల విజయలక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన ముత్యాలమ్మ 11 (రెడ్డిపాలెం) 8 ఓవర్లులో అలౌట్ నష్టానికి 57 పరుగులు చేసి ఓటమికి చవిచూసింది. బౌలింగ్ విభాగంలో ఒకే ఓవర్ లో టి. సతీష్ కుమార్ మూడు వికెట్లు సాధించి జట్టును గెలుపు దిశగా నడిపించాడు. అలాగే జుట్టులో కే .రాజేష్ 3 వికెట్లు, టీ. దుర్గాప్రసాద్ మూడు వికెట్లు, కే రేవం త్ రెండు వికెట్లు, కే సాయి కిరణ్ రెండు వికెట్లు సాధించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషిం చారు.దీంతో అంబెద్కర్ గ్రీన్ లెవన్ (బూర్గంపాడు) జట్టు 48 పరుగులతో విజయం సాధించింది. జట్టులో అర్ధ సెంచరీతో తన సత్తా చాటిన తోకల లక్ష్మీ ధరన్ కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ ట్రోఫీ ని నిర్వాహకులు అందజేశారు.

**- లక్ష్మీ ధరన్ అదుర్స్:**

బూర్గంపాడు అంబేద్కర్ కాలనీకి చెందిన తోకల రవి ప్రసాద్ కుమారుడు తోకల లక్ష్మీధరన్ క్రికెట్ పై తనకున్న మక్కువతో చిన్నటి నుంచి క్రికెట్ లో కోచింగ్ తీసుకుంటూ అంచలంచెలుగా రాణిస్తున్నాడు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న లక్ష్మీ ధరన్‌ను తన తండ్రి తోకల రవి ప్రసాద్ తనకు క్రికెట్ పై ఉన్న మక్కువతో క్రికెట్ కోచింగ్ ఇప్పిస్తున్నాడు. ఈక్రమంలో భద్రాచలంలో జరిగిన నెహ్రూ కప్ రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్లో భద్రాచలం మెయిన్ జట్టులో లక్ష్మీ ధరన్ చోటు దక్కించు కొని సత్తా చాటాడు.అలాగే శుక్రవారం లక్ష్మీపురంలో జరుగు తున్న టోర్నమెంట్ లో 53 పరుగులు చేసి జట్టు విజయ పదములో నడిపించిన లక్ష్మీ ధరన్‌ను గ్రామ ప్రముఖులు, క్రికెట్ క్రీడాకారులు, క్రికెట్ అభిమానులు అభినందించారు. క్రికెట్ క్రీడల్లో లక్ష్మీ ధరన్ మరింతగా రాణించాలని పలువురు ఆకాంక్షించారు.

# ఐఎఫ్‌టీయూలో చేరిన టిప్పర్ డ్రైవర్లు



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- బొగ్గు టిప్పర్ డ్రైవర్లు 60 మంది ప్రజాపంధ అనుబంధ కార్మిక సంఘము ఐఎఫ్టి యులో చేరారు. బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన భారతీయ న్యాయసంహిత 106/2 హిట్ అండ్ డ్రైవ్ చట్టాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. టేకులపల్లి తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ కేఓసి నుంచి ఇల్లందు కొత్తగూడెం డంపింగ్, బిపిఎల్ ట్విట్టర్ల డ్రైవర్లు 60 మంది ప్రజాపంద ఐఎఫ్‌టియులో చేరారని సంఘం రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న, జిల్లా నాయకులు జరుపుల సుందర్ లు తెలిపారు. కేఓసి నుంచి బొగ్గు రవాణా చేస్తున్న డ్రైవర్ల వేతనాలు పెరగక ఐదు సంవత్సరాలు గడుస్తున్నదని దీనివల్ల డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రవాణా రంగాన్ని మొత్తం అంబానీ ఆదానులకు అప్పజెప్పాలని కుట్రలో భాగంగా మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన డ్రైవర్ వ్యతిరేక చట్టం (భారతీయాన్యాయ సంహిత106/2 హిట్ అండ్ డ్రైవ్ చట్టాన్ని) రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా డ్రైవర్లు సమ్మెలో పాల్గొంటున్నారని అత్యంత దుర్మార్గమైన ఈ చట్టాన్ని రద్దుకు డ్రైవర్ల అందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు మధార్, నరేష్, కోటేశ్వరరావు, వీరభద్రం, సుధీర్, రఘు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుడు అందరికీ ఆదర్శం

-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో ఘనంగా స్వామి వివేకానంద జయంతి

కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం బార్ అసోసియేషన్, న్యాయవాద పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో బార్ ప్రెసిడెంట్ రమేష్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా జడ్జ్ పాటిల్ వసంత పాల్గొని ప్రసంగిస్తు, స్వామి వివేకానంద అందరికీ ఆదర్శనీయమని తెలిపారు. ప్రపంచ సభలలో వివేకానందుడి ప్రసంగాన్ని వివిధ దేశ ప్రతినిధులు కొనియాడిన విధానాన్ని తెలిపారు.అనంతరం న్యాయవాద పరిషత్ జిల్లా ప్రెసిడెంట్ రాంప్రసాదరావు మాట్లాడుతూ వివేకానందుడు చెప్పినటువంటి “మందలో ఒకడిగా కాదు, వందలో ఒకడిగా ఉండాలి” అన్న సూక్తిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ ఈసీ సభ్యులు రమేష్, రామారావు, సంతోష్, యుగంధర్, మనోరమ, న్యాయవాద పరిషత్ భాద్యులు రామచంద్రారెడ్డి, వేణు వాసు రావు, విటల్ సీనియర్ న్యాయవాదులు సురేష్ బాబు, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు కొల్లి సత్యనారాయణ, లక్కినేని సత్యనారాయణ, రామ్మూర్తి, గోపికృష్ణ ఇతర సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# యువతకు వివేకానందుడు స్ఫూర్తి - ఎంపీటీసీ కృష్ణారెడ్డి

అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్‌న్యూస్) - యువత స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఎంపీటీసీ అయిలూరి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ నందు హరిహర ఫౌండేషన్ సభ్యులు చల్లా రమేష్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి వేడుకలు నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నేటి యువతకు ఆయన ఆదర్శమని ఆయన బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలు గోళ్ళ రేణుకాదేవి, నాయకులు జంగిలి వెంకటరత్నం, బాణోత్ భీముడు, రంజా శ్రీను, యాదాల వెంకటేశ్వర్లు, జమలయ్య కళాధర్, నాగు, కళ్యాణ్, రాము, మంగయ్య, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# జిఎం ను కలిసిన సింగరేణి ఉద్యోగుల బీసీ సంఘం నేతలు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్- సింగరేణిలో బీసీల హక్కుల పరిరక్షణకు లైసెన్ ఆఫీసర్స్‌ని నియమించాలనీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్, రిటైర్డ్ అడిషనల్ జనరల్ మేనేజర్ పంజాల శ్రీనివాస్ నాయకత్వంలో ఏరియా జనరల్ మేనేజర్ కు మెమొరాండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా సింగరేణి బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పులి పూర్ణచంద్రరావు, మేనేజర్, జెకె5 ఓసి ఉపాధ్యక్షులు బండారు కోట సాంబయ్య,కార్యదర్శి, ఎస్‌విఎస్ ఎన్ రాజు, కోశాధికారి గుగ్గిళ్ల యాదగిరి, సభ్యులు ఎం రామస్వామి, ఎండి అన్వర్, గున్నాల విజయ్ ,నల్లాల సతీష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్) - మండల కేంద్రం అశ్వారావుపేట ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వికసిత భారత్ సంకల్పయాత్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అవగాహన సమావేశం శుక్రవారం స్థానిక పాత ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో యూనియన్ బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం నుండి ప్రజలకు అందుతున్న వివిధ పథకాల గురించి తెలియజేశారు. బ్యాంకు సంబంధించి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, సురక్ష యోజన, అటల్ పెన్షన్ యోజన, రుణాలు, పోస్టల్ డిపార్ట్‌మెంట్ నుండి పోస్టల్ ఇన్సూరెన్స్, సుకన్య సమృద్ధి యోజన, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ నుండి రైతు రుణాలు, పీఎం కిసాన్, హెల్త్ డిపార్ట్మెంట్ నుండి ఆయుష్మాన్ భారత్, పీఎం జన ఆరోగ్య యోజన, భారత్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా ప్రధానమంత్రి ఉజ్వల యోజన, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్ బ్యాంకు సేవలపై అవగాహన కల్పించి ఆర్థిక సైబర్ నేరాలు జరగకుండా జాగ్రత్తలు, ఖర్చులపై అవగాహన కల్పించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ఈనెల 26వ తేదీ వరకు అశ్వారావుపేట మండలంలోని రోజుకి రెండు గ్రామపంచాయతీలు చొప్పున ప్రతి రోజు జరుగునని ఈ సందర్భంగా వివిధ డిపార్ట్మెంట్ అధికారులు తెలియజేశారు. అనంతరం పంటచేలుకు పురుగు మందులు, వివిధ రకాల పిచికారి మందులను డ్రోన్స్ ద్వారా పిచికారి చేసే డెమోని ఈ సందర్భంగా రైతులకి చూపెట్టి దాని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎఐకెఎస్-2024 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు పోతినేని

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - తెలంగాణ రైతు సంఘం (ఎఐకెఎస్)-2024 నూతన సంవత్సర క్యాలెండర్‌నిఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు ఆవిష్కరించారు. శుక్రవారం స్థానిక మంచి కంటి భవన్ నందు తెలంగాణ రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం ఎలమంచిలి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సుదర్శన్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రుణమాఫీని తక్షణం అమలు చేయాలన్నారు. రైతు భరోసా కింద సంవత్సరానికి రూ.15000 లు రైతుల అకౌంట్లో జమ చేయాలని రవి సీజన్లో పెట్టుబడి సాయం కింద గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధుని రైతులు అకౌంట్లో ఒకే దఫాలో వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసాని ఐలయ్య, జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, నాయకులు కున్సోతు ధర్మ, ఊకంటి రవికుమార్, దొడ్డ లక్ష్మీనారాయణ, లక్ష్మీనరసయ్య, కోబల్, కొండబోయి వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, కనకరత్నం, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఈఎస్ఐపై సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు అవగాహన





**- అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన ఎఐటియుసి**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) - సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు కుటుంబ సభ్యులందరికీ వైద్య సౌకర్యం కల్పించడం, అలాగే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం కోసం సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు ఇఎస్ఐ వల్ల కలిగే ప్రయోజనాలను గురించి తెలియజేయుటకు మరియు కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ అమలుపరచుటకు తీసుకునే చర్యలో భాగంగా శుక్రవారం కొత్తగూడెం కార్పొరేట్ లో అవగాహన సదస్సులను నిర్వహించారు. కార్పొరేట్ లోని ఎస్ అండ్ పిసి, సివిల్ డిపార్ట్మెంట్, సెంట్రల్ స్టోర్స్ నందు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్సుకు, వివిధ విభాగాల కాంట్రాక్ట్ కార్మికుల సదస్సులను నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఈఎస్ఐ నుండి సోషల్ సెక్యూరిటీ ఆఫీసర్ ప్రశాంత్ సాయి, వరంగల్ బ్రాంచ్ మేనేజర్ సాయికుమార్ లు పాల్గొని కాంట్రాక్ట్ కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఐటియుసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ తరపున కృష్ణాఫర్, యర్రగాని కృష్ణయ్యలు అవగాహన సదస్సులు కల్పించిన సింగరేణి అధికారులకు, ఇఎస్ఐ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సింగరేణి యాజమాన్యం తరపున ఏజీఎం పర్సనల్ వరప్రసాద్, సెక్యూరిటీ జనరల్ మేనేజర్ దీక్షితులు, యస్ఓటూ జియం వేణుమాధవ్, సివిల్ డివైస్ఇ ఏ.రవికుమార్, స్టోర్స్ డివైజియం రామకృష్ణ పాల్గొన్నారు. కాంట్రాక్టర్స్ సాయిప్రసాద్, దుర్గాభవాని వెంకన్న, పి.రమేష్‌రావు, దాడి సత్యం, ఎం.కృష్ణారెడ్డి, కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాడి పంటల పండుగ, సంక్రాంతి పండుగ

**- మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు**

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) - సంక్రాంతి ధార్మిక పండుగ కాదని, పాడి పంటల పండుగ, రైతుల పండుగ అని కులమతాలకు అతీతంగా మనందరి పండుగ అని స్థానిక రామవరంలోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. శుక్రవారం సంక్రాంతి పండుగ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నెముక అని, అన్న ప్రదాత అని అలాంటి రైతులు పంట చేతికి వచ్చాకా ఆ పైవాడికి కృతజ్ఞతలు తెలిజేస్తూ జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు. రైతులు సంతోషంగా ఉంటేనే మనమంతా సుఖసంతోషాలతో ఉంటామని, అలాంటి రైతన్నల పండుగ సంక్రాంతి కులమతాలకు అతీతంగా గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తెలుగు ఇంగ్లీషు హిందీ భాషల్లో రైతు గొప్పదనాన్ని, పండుగ విశిష్టత లను, తెలుపుతూ చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, ఉపాధ్యాయురాళ్ళు లక్ష్మీప్రసన్న, నీలా, కృష్ణకుమారి, అనితా, సరస్వతీ, శిరీషా, తదితరులు పాల్గొన్నారు.



# గౌతమీ స్కూల్‌లో సంక్రాంతి సంబురాలు



అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)-మండల కేంద్రం అశ్వారావుపేటలో గల గౌతమి పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉదయం విద్యార్థులు గాలిపటాలు ఎగురవేసి ఆనందంతో కేరింతలు వేశారు. అనంతరం విద్యార్థినిలు మహిళా ఉపాధ్యాయులు పాఠశాల ఆవరణంలో పలు రకాల రంగులతో రంగోలి నిర్వహించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేశారు. సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే రోజును మకర సంక్రాంతి అని అంటారని గుర్తు చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో సంక్రాంతి పండుగను ఘనంగా వైభవంగా జరుపుకుంటారని తెలిపారు. సంక్రాంతి పండుగను భోగి, సంక్రాంతి, కనుమగా మూడు రోజుల్లో జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్‌మెంట్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో వైభవంగా వివేక నందుని జయంతి వేడుకలు



అశ్వారావుపేట, సూర్య(మేజర్‌న్యూస్)-వివేక నంద సేవా సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రం అశ్వారావుపేటలో శుక్రవారం జరిగిన స్వామి వివేకనంద 161వ జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల వివేకనంద విగ్రహం వద్ద పతాక ఆవిష్కరణ చేసి అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజానికి వివేక నందుడు ఎంతో ఆదర్శనీయుడని పేర్కొన్నారు. కెమిలాయిడ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించగా విజేతలకు ప్రథమ, ద్వితియ, తృతీయ బహుమతలును ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పూజల్లి రమేష్, జూపల్లి ప్రమోద్, సుంకవల్లి వీరభద్రం, వెలుగోటి శేషుబాబు, చలపతిరావు, మైనార్టీ నాయకులు హుస్సేన్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)-మండల పరిధిలోని అచ్యుతాపురం గ్రామంలో జరిగిన అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొన్నారు. అచ్యుతాపురం గ్రామానికి చెందిన కలపాల నరేష్, దయామణి దంపతుల కుమార్తె అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. చిన్నారిని ఎత్తుకొని ముద్దాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి రమేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**-మానవసేవే మాధవ సేవయని చాటి చెప్పిన స్వామి వివేకానంద**
**- ఎంపీఓ వెంకటేశ్వరరావు**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)- స్వామి వివేకానందాను స్ఫూర్తిగా తీసుకొని యువకులు, విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని పినపాక ఎంపీవో వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం పినపాక మండలం ఈ. బయ్యారం క్రాస్ రోడ్ లో గల వివేకానంద ఉచిత (గ్రూప్స్) కోచింగ్ సెంటర్ లో వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివేకానంద ఉచిత కోచింగ్ సెంటర్ డైరెక్టర్ శ్రీరామ్ బృహస్పతి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పినపాక ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, ఏపీజీవీబీ మేనేజర్ లొట్టిపిట్టల కిరణ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వివేకానంద జయంతిని ప్రపంచవ్యాప్తంగా యువజన దినోత్సవం గా జరుపుకుంటారని తెలియజేశారు. స్వామివివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. స్వామి వివేకానంద నరుడే నారాయణుడని మానవసేవే మాధవ సేవయని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. యువశక్తి అనునది అను శక్తి కంటే బలమైనదని యువజన చైతన్యమే లక్ష్యంగా యువత యొక్క భాగస్వామ్యాన్ని దేశ అభివృద్ధికి బాటలు వేసేలా భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు దేశ విదేశాల్లో చాటి చెప్పిన మహానుభావుడని కొనియాడారు. నేటి యువత అతని సూక్తులను ఆదర్శంగా తీసుకొని ప్రపంచ గుర్తించేలా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తోట గంగాధర్, ఉపాధ్యక్షులు కట్ట శ్రీనివాసరావు, పోస్టల్ సిబ్బంది శ్రీరామ్ శ్రీనివాసరావు,చారి, స్వాతి, విద్యార్థులు సాయి నివేదన్, మహేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కొండ్రు అంజయ్య సోయం మహేష్ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



ములకలపల్లి,సూర్య (మేజర్న్యూస్) - మండల పరిధిలో తిమ్మంపేట పంచాయతీ రాజీవ్ నగర్ కాలనీ గ్రామంలో కొండ్రు అంజయ్య సోయం మహేష్ మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, గౌరిలక్ష్మి , ఎంపీటీసీ నూపా సోరోజినీ, పిఏసిఎస్ సొసైటీ అధ్యక్షులు కారనాటి కాంతారావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తుర్రం శ్రీనివాస్, తాండ్ర కృపాకర్ మాట్లాడుతూ ఆటలు శరీరానికి ఉల్లాసాన్ని, ఔదార్యాన్ని, ఉత్సాహాన్ని కల్పిస్తాయని, ఆటలలో ముందుండి వాలీబాల్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్న రాజీవ్ నగర్ కాలనీ యువతను అభినందించారు. అనంతరం కొండ్రు విరస్వామి ఆదివాసీ రాష్ట్ర నాయకురాలు సుధారాణి మాట్లాడుతూ మానసిక ఒత్తిడి నుంచి అధికమించడానికి మానసిక వికాసానికి శరీర దారుణ్యానికి ఈ క్రీడలు ఎంతో అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తుర్రం పంతులు, తుర్రం ముత్యాలు, కుర్సం లక్ష్మాణ్,అశ్వరావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి సుమిత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలకుర్తి రత్న భూషణం, డాక్టర్ వెంకటేష్, సురభి రాజేష్,దుగ్గి సంపత్ కుమార్,సోడే కేశవ్, పెనుబల్లి ధర్మరాజు,సోయం నాగరాజు, మడకం కిరణ్, కొండ్రు వంశీ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గడప గడపకు అయోధ్య పూజిత అక్షింతలు వితరణ.



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ఆళ్లపల్లి మండలం, విశ్వహిందూ పరిషత్ ,బజరంగ్దళ్ వారి ఆధ్వర్యంలో గడపగడపకు శ్రీ అయోధ్య రామాలయం వారి పూజిత అక్షింతలు, వితరణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రామాలయం అర్చకులు తిరునగరి లక్ష్మణా చార్యులు గుండెబోయిన రామకృష్ణ మాట్లాడుతూ జనవరి 22న అయోధ్య శ్రీరామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఆళ్లపల్లి పురువీధులలో అక్షింతల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు, ఈ అక్షంతలను జనవరి 22వ తేదీన శ్రీ అయోధ్య రాముల ప్రాణప్రతిష్ట మధ్యహ్నాం 12 గంటల 33 నిమిషములకు అందరూ కూడా ఈ అక్షింతలను తమ శిరస్సు మీద వేసుకొని, పెద్దల ఆశీర్వాదం తీసుకోవాలని అలాగే ఆరోజు సాయంత్రం ప్రతి ఇంట్లో 5 నూనె దీపాలు వెలిగించి, టపాసులు పేలుస్తూ దీపావళి జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గౌరిశెట్టి శ్రీనివాసరావు, అబ్బు నాగేశ్వరరావు, సిరి నోముల వజ్రేశ్వరరావు, బూరుగడ్డ రాములు, నరెడ్ల వెంకన్న, తెలగాని శ్రీను, సంక ప్రభాకర్, సిరి నోముల శ్రీనివాస్ రావు, తులం ముత్తిలింగం, బుద్ధి వెంకటేశ్వర్లు, నరెడ్ల రాంబాబు, మద్దెల వెంకటేశ్వర్లు, విజయ, లలిత, ఉమాదేవి, మంగ, సరిత, శ్రీలత, భారతి, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, మాతృ శక్తి, దుర్గా వాహిని కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



# కంకుల మిల్లర్ మీద పడి మహిళ మృతి



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- తాము పండించిన మొక్కజొన్న కంకులు మిల్లర్ పట్టించేందుకు వెళుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కంకుల మిల్లర్ మీద పడి మహిళ మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం జరిగింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శంభునిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గోర్కలమడుగు గ్రామానికి చెందిన ఈసం రమణ(38) తమ కుటుంబంతో కలిసి ట్రక్కుకు అనుసంధానం చేసిన మిల్లర్ను అడవిలో ఉన్న చేనుకు తీసుకు వెళుతున్న క్రమంలో అదుపుతప్పి ప్రక్కన నడుస్తున్న రమణపై మిల్లర్ పడింది. కుటుంబ సభ్యులు స్థానికులతో కలిసి మిల్లర్ను తొలగించి 108 వాహనానికి సమాచారం అందించారు. 108 వాహనంలో గుండాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆమెను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు. కొమరారం (కాచన పల్లి) పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఇల్లందు తరలించి దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి భర్త ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. ఆమె మృతితో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అంతర్జాతీయ తెలుగు మహాసభలో భద్రాద్రి వాసి




**-కథా పఠనం లో ప్రతిభ కనబరిచిన ఎర్రం శెట్టి పూర్ణ**

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్:-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రాజమహేంద్రవరంలో ఆంధ్ర సారస్వత పరిషత్ మరియు శ్రీ చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో జరిగిన రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలలో భద్రాచలం పట్టణం నుంచి యర్రంశెట్టి పూర్ణ దుర్గాదేవి పాల్గొని ప్రతిభను కనబరిచారు. మాస్ట్రో డాక్టర్ గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన ప్రముఖ శ్రీరసరాజు, అందెశ్రీ వంటి ప్రముఖులు పాల్గొని రేపటి తరాలకు తెలుగు భాష వైభవాన్ని తెలియజేస్తూ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంతోమంది సాహితీ ప్రముఖుల వారసులకు వారి సాహిత్య సేవలు పూర్వవైభవాలను గుర్తు చేసుకుంటూ పూర్ణకుంభ బహుమతులతో సత్కరించారు. ఈ వేడుకలలో కథా పఠనంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన ఎర్రం శెట్టి పూర్ణ దుర్గ దేవి గజల్ కవి కొత్తగూడెం రాజేష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం ,మెడల్ అందుకున్నారు. ఈ వేడుకలకు డబ్బే దేశాల నుండి లక్షకు పైగా తెలుగు భాషాభిమానులు, సాహిత్య ప్రముఖులు, వివిధ రాష్ట్రాల గవర్నర్లు పాల్గొన్నారు.

# లైసెన్ ఆఫీసర్స్ ని నియమించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-సింగరేణి బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఫౌండర్, రిటైర్డ్ అడిషనల్ జనరల్ మేనేజర్ పంజాల శ్రీనివాస్ నాయకత్వంలో శాసనసభ్యులు కోరం కనకయ్యకు సింగరేణి గెస్ట్ హౌస్ లో మెమోరం సమర్పించారు. ఈ మేరకు కనకయ్య సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా సింగరేణి బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పులి పూర్ణచంద్రరావు , మేనేజర్, జెకె5 ఓసి ఉపాధ్యక్షులు బండారు కోట సాంబయ్య ,కార్యదర్శి, ఎస్ వి ఎస్ ఎన్ రాజు, కోశాధికారి గుగ్గిళ్ల యాదగిరి సభ్యులు ఎం రామస్వామి, ఎండి అన్వర్, గున్నాల విజయ్ ,నల్లాల సతీష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కిన్నెరసాని రాజాపురంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు.



పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్) - స్వామి వివేకానంద జయంతి వేడుకలు కిన్నెరసాని, రాజాపురం గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. గత 15 సంవత్సరాలుగా మంత్రి సూరప్రకాశరావు సంస్మరణార్ధం వారి కుమారులు కాళేశ్వరరావు, చిరంజీవిరావు నిర్వహిస్తున్న జాతీయ యువజనోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసారి మండల పరిధిలోనిర్వహించిన బాడ్మింటన్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.యువకులు తమలో దాగివున్న శక్తులను క్రీడలు బయటికి తీసుకొస్తాయని, దేశానికి యువకులే గొప్ప శక్తి అని, బలమే జీవనం,బలహీనతే మరణం అన్న స్వామిజీ మాటలను వక్తలు గుర్తుచేశారు.ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ గుమ్మడి శోభారాణి, సర్పంచ్ బుర్ర వీరకుమారి, పంచాయితీ సెక్రటరీ అనిల్ కుమార్, సోమయ్య,హెచ్.ఎం. కాళేశ్వరరావు, సూరి, పాషా, శ్రీను, రామకృష్ణ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు అండగా ఉంటా - ఎమ్మెల్యే కూనంనేని



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- వృత్తి నైపుణ్యాన్ని నమ్ముకొని సమాజాభివృద్ధికి దోహదపడు తున్న జర్నలిస్టులకు అండగా ఉంటానని కొత్తగూడెం ఎమ్మె ల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.శుక్రవారం పాల్వంచ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో కూనంనేని సాంబశివ రావుకు అభినందన సభను నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్య క్షులు వేముల కొండలరావు అధ్యక్షత నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ జర్నలిస్టు లకు ఇళ్ల స్థలాలు, అ క్రిడేషన్ కార్డులు ఇతర సౌకర్యా లు క ల్పించేందుకు కృషి చేస్తా నని హామీ ఇచ్చారు.తన గెలు పు లో జర్నలిస్టుల పాత్ర కూడా ఎంతో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ భద్రాద్రి కొ త్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, పాల్వంచ క్లబ్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎస్ కె సుభాని, గౌరవాధ్యక్షులు ఆర్ సంజీవ్ కుమార్, గౌరవసలహా దారులు చంద్ర నరసింహారా వు, సీనియర్ జర్నలిస్టులు ఏ అబ్బురాం, జైనుల్లా బుద్దీన్, కోశా ధికారి ఎస్ ఏ రజాక్, ఉపాధ్య క్షులు వెంకటనారాయణ, తోట రామకృష్ణ,పోటు పుల్లారావు, బి నాగేశ్వరరావు, తోట శ్రీనివా స్, ఉప్పల్, గాడేపల్లి వీరభద్రం పాష, నజీర్, సందీప్, కాల్వ రాజా, పలువురు సిపిఐ నాయ కులు పాల్గొన్నారు.

# క్రికెట్ పోటీలు ప్రారంభం

టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)-మండలంలోని గంగారం గ్రామపంచాయతీలో క్రికెట్ టోర్నమెంట్ను ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్ ప్రారంభించారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ కమిటీ సభ్యులు, నాయకులు సర్దార్ తదితరులు పాల్గొన్నారు.



# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) - భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక జ్యూడిషియల్ ప్రధమశ్రేణి న్యాయమూర్తి కోర్టు ప్రాంగణంలో ముగ్గుల పోటీలు రంగ రంగ వైభవంగా జరిగాయి. మహిళా న్యాయవాదులు ఎంతో ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొన్నారు. ప్రధమ బహుమతి ఎం.తరుణి, ద్వితీయ బహుమతి బాషం శారద, తృతీయ బహుమతి విద్యాధరి గెలుచుకున్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబ దుర్గాబాయి,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కృష్ణవేణి, ప్రముఖ సంఘ సేవకురాలు కేతినేని లలిత వ్యవహరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, ఏపిపి సాంబ దుర్గాబాయి మాట్లాడుతూ మహిళా న్యాయవాదులకి ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని, మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్ష వ్యక్తం చేసారు. ప్రధాన కార్యదర్శి కె. నవీన్, తరుణి, పామరాజు తిరుమలరావు, సాధనపల్లి సతీష్,తదితరులు విజేతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణప్రసాద్, చుక్కా అంబేద్కర్,టి. లలిత, ఎం. వి. రమ, సంధ్యారాణి, దాట్ల సంధ్య, రజని, పుష్పలత,అవులూరి సత్యనారాయణ, కె. ప్రకాష్, పేరాల వెంకటేశ్వర్లు, అరుణ్ చంద్, ఎన్.రాజేంద్ర వర్ధన్, కె. రాంబాబు తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఈసం సమ్మక్క మరణం విప్లవ ఉద్యమాలకు తీరని లోటు



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)- సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ కొడవటంచ గ్రామ కమిటీ సీనియర్ నాయకురాలు ఈసం సమ్మక్క మరణం విప్ల ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు, గుండాల సర్పంచ్ కొమురం సీతారాములు అన్నారు.శుక్రవారం కోడవటంచ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఈసం సమ్మక్క మృతదేహానికి న్యూ డెమోక్రసీ పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమర్జెన్సీ కాలంలో విప్లవ ఉద్యమాలకు అకర్షితురాలై చంద్ర పుల్లారెడ్డి,రాధక్క, పోట్ల రామ నరసయ్య, దొరన్న, బాటన్న ల నాయకత్వంలో సాయుధ దళంలో చేరి గుండాల, ఇల్లందు, టేకులపల్లి ప్రాంతంలో అనేక ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. ఈసం సమ్మక్క కూడా గుండాల ఎంపీటీసీగా పోటీ చేశారని ఆమె కుటుంబం న్యూ డెమోక్రసీ పార్టీకి వెన్ను దన్నుగా నిలిచిందని, సమ్మక్క మృతి పట్ల తన కుటుంబానికి బంధుమిత్రులకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులుఆరెం నరేష్,పర్శక రవి, వై వెంకన్న, ఈసం కృష్ణన్న, ఎస్కే అస్గర్,గుండాల ఉప సర్పంచ్ మానాల ఉపేందర్, కొడవటంచ గ్రామ నాయకులు ఈసం రామచంద్రు, ఈసం మల్లన్న, పటేల్ యానయ్య, వజ్జ మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ జట్టుకు టి,షర్ట్ లు అందజేసిన సర్వో రాష్ట్ర నాయకులు గౌర్ల వీరబాబు.




బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్ ) - క్రికెట్ జట్టు క్రీడాకారులకు టీ షర్ట్ లను బూర్గంపహడ్ కి చెందిన సర్వో రాష్ట్ర నాయకులు గౌర్ల వీరబాబు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలో యువత రాణించాలని క్రీడలు మానసిక ఉల్లాసాన్ని,ఉత్సాహాన్ని నింపుతాయి అని అన్నారు,యువత వాహనాలు నడిపెప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని యువతకి సూచనలు చేశారు.యువతకి క్రీడల విషయంలో తమ వంతు సహకారం ఏప్పుడు ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బూర్గంపహడ్ గ్రామానికి చెందిన అద్వకేట్ భజన సతీష్,రిపోర్టర్లు కోట రమేష్, గోపి, అదేవిధంగా వైఎంసిటోర్నీఆర్గనైజింగ్కమిటీసభ్యులు అనిల్,సారధి, సత్తిపండు, వెంకటేష్,నాగరాజు పలువురు క్రీడా కారులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీ విజేతలకు బహుమతుల ప్రధానం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - సంక్రాంతి పండగను పురస్కరించుకొని మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో శు క్రవారం శ్రీ చైతన్య విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో అందంగా ముగ్గు వేసిన మహిళామణులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి వినూత్నకు టేబుల్ గ్రైండర్, 2వ బహుమతి భవానికి మిక్సీ గ్రైండర్, 3వబహుమతి సమంతాకు కుక్కర్, నాలుగో బహుమతి సుకన్యకు హీట్ బాక్స్ ను విద్యాలయ ప్రిన్సిపాల్ వెంకటకృష్ణారెడ్డి అందజేశారు. పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రత్యేకమైన బహుమతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యతోపాటు విజ్ఞానాన్ని సాంస్కృతిక కార్యక్రమాలు పెంపొందిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులను పాఠశాలలో భాగస్వాములు చేస్తూ ముగ్గుల పోటీలు ఏర్పాటుచేసి పాఠశాల స్థాయిని పెంపొందిస్తున్నామని, ఈ పాఠశాలలో విద్యను అభ్యసించి ఎంతోమందిరి విదేశాల్లో స్థిరపడ్డారని, ఈ పాఠశాల అభివృద్ధి సాధించడానికి ముఖ్యులు పాఠశాల నిర్వహకులు పుల్లారెడ్డి అని, ఆయన కృషితోనే పాఠశాల ప్రఖ్యాతిగాంచింది అన్నారు. ఈ కార్యక్రమంలో వసంత, నర్సింహారెడ్డి, సరస్వతి, నందిని, రామయ్య, మారేశ్వరావు, పాహిమా, లక్ష్మీ, కరుణ, నజీమా, శిల్ప, అనుపమ, భాగ్యలక్ష్మి, పలువురు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్టర్స్ ఆత్మీయ కుడికలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం

టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్) - పాస్టర్ ఫెలోషిప్ టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం దాస్తండా పంచాయతీ మంగళితండా బేతేస్తా చర్చి లో పాస్టర్ ఆత్మీయ కూడిక జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఇల్లందు మున్సిపాలిటీ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, పాస్టర్ల సంఘం జిల్లా నాయకులు విజయకుమార్, టేకులపల్లి మండల తాసిల్దార్ కృష్ణవేణి, పాస్టర్ మండల కమిటీ ప్రెసిడెంట్ జాన్ రాజ్, వైస్ ప్రెసిడెంట్ రాజు రామ్ చందర్, సెక్రటరీ బోయాజ్ సహాయ కార్యదర్శి అబ్రహం, కార్యవర్గ సభ్యులు దేవరాజ్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.



# ఒక్క కొడుకు తల్లి గాజులు వేసుకోకపోతే కీడు అనేది మూఢనమ్మకమే






**– నమ్మి మోసపోవద్దు – ఎస్ఎస్ఎఫ్ జాతీయ సమన్వయకర్త చార్వాక**

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎస్ఎస్ఎఫ్) జాతీయ సమన్వయకర్త చార్వాక పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఓ మూఢ నమ్మకం బాగా ప్రచారం అవుతుంది. ఇద్దరు కొడుకులు ఉన్న మహిళల వద్ద ఒక్క కొడుకు ఉన్న మహిళలు డబ్బులు తీసుకుని గాజులు వేసుకోవాలనే ప్రచారం జరుగుతోంది. ఇలాంటి మూఢ నమ్మకాలు నమ్మొద్దన్నారు. మూఢ నమ్మకాలను తొందరగా విశ్వసించే ప్రజలు ఒక కొత్త విశ్వాసాన్ని తెరపైకి తెచ్చి ఆచరిస్తున్నారు. ఆచరించడమే కాకుండా అందరూ ఆచరించేలా (నోటి మాట)"మౌత్ టాక్"తో తెలంగాణ అంతటా వెలుగులోకి తెచ్చారు. "గాజుల కానుక" పేరుతో ఈ ప్రచారం ఎవరి నోట చూసినా వినిపిస్తుంది. ఇద్దరు కొడుకులు ఉన్న మహిళల వద్ద ఒక్క కొడుకు ఉన్న మహిళలు డబ్బులు అప్పుగా తీసుకుని ఆ డబ్బులతో ఐదు రకాల గాజులను కొనుగోలు చేసి వాటిని చేతికి వేసుకోవాలట. అప్పుడు వారికి ఎలాంటి కీడు ఉండదట. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న వేళ ఈ కొత్త మూఢ నమ్మకం ప్రజలలోకి వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా మహిళల నోళ్లలో నానుతున్న ఈ కొత్త సంప్రదాయం ఆచరించని పక్షంలో కీడు జరుగుతుందనే ప్రచారం ఊపందుకుంది. మూఢనమ్మకాలను బాగా విశ్వసించే జనం కొందరు అదే పనిగా దీన్ని ఆచరిస్తూ తమ చుట్టు పక్కల ప్రజలకు కూడా తెలియచేస్తూన్నారు. అందరూ ఈ పద్ధతిని ఆచరించే లాగా కొందరు పనిగట్టుకుని ఫోన్లు చేస్తూ ఆచరించేలా చేస్తున్నారు. దీంతో తెలంగాణలో ఎక్కడ చూసినా ఆడపడుచుల గాజుల వ్యవహారమే చర్చనీయాంశంగా మారింది. ఈ మూఢ నమ్మకం వల్ల గాజుల దుకాణదారులకు భలే గిరాకీ తగిలింది. గాజులకు కూడా డిమాండ్ బాగా పెరిగింది. ఇలాంటి మూఢ నమ్మకాలను నమ్మొద్దని కీడు జరుగుతుందని చెప్పేవాళ్లు ఒక కొడుకు గల తల్లికి, ఆ కొడుక్కి ఎటువంటి కీడు జరుగుతుందో అనేది మాత్రం చెప్పటం లేదు. ప్రజల్లో ఉన్న అవిద్య, ఆశాస్త్రీయ భావజాలం ఇటువంటి మూఢనమ్మకాలను నమ్మే విధంగా చేస్తుంది.గాజులు వేసుకున్నంత మాత్రాన వచ్చేదీ లేదు. వేసుకోకపోతే జరిగేదీ ఏం ఉండదు. ఈ పోటీ ప్రపంచంలో ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలే తప్ప మూఢ విశ్వాసంతో కాదని రెండు తెలుగు రాష్ట్రాల మహిళా మణులకు అందరికీ తెలియజేస్తున్నాం. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ప్రభుత్వం స్పందించి శాస్త్రవేత్తలు, విద్యావంతుల,సామాజిక ఉద్యమకారుల చేత ప్రజల్లో మూఢనమ్మకాల నిర్మూలన కోసం చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు మూఢనమ్మకాల నిర్మూలన చట్టాన్ని తీసుకువచ్చి ఆమోదించి అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మూఢనమ్మకాలను నిర్మూలించి శాస్త్రీయ సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిస్తున్నాం.

# జీవో నెం 76 ద్వారా దరఖాస్తు చేసుకున్నవారికి ఇంటి పట్టాలు ఇవ్వాలి



**బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ యాదవ్**

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – జీవో నెం 76 ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రజలకు తక్షణమే ఇంటి పట్టాలు ఇవ్వాలని బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ యాదవ్ కోరారు. శుక్రవారం కొత్తగూడెం ఎమ్మార్వో పుల్లయ్యకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ జీవో నెం 76 ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రజలందరికీ ఇంటి పట్టాలు ఏలక్షన్ల ముందు సర్వే చేసిన లబ్ధిదారులందరికి ఎలక్షన్ కోడ్ ఉన్నదని సర్వే చేయడం అపి వేయడం జరిగిందని, డీడీలు కట్టిన వారికి కూడ పట్టాలు ఇవ్వడం ఆగిపోవడంతో ప్రజలు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారన్నారు. త్వరగా లబ్దిదారులకు పట్టాలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యమంలో బిజెపి నాయకులు యశ్వంత్, రవిచంద్ పాల్గొన్నారు.

## న్యాయవాదుల వాల్ క్యాలెండర్ ఆవిష్కరణ




కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ముద్రించిన 2024 సంవత్సరపు న్యాయవాదుల వాల్ క్యాలెండర్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యులు, ఐలు రాష్ట్ర అధ్యక్షులు కోల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హాలులో శుక్రవారం జరిగిన ఈ క్యాలెండర్ ఆవిష్కరణ సభలో జిల్లా జడ్జి పాటిల్ వసంత్ మాట్లాడుతూ ఐలు క్యాలెండర్ ముద్రించి న్యాయవాదులకు ఉచితంగా పంపిణీ చేయటాన్ని అభినందించారు. కొల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో న్యాయవాదుల కర్తవ్యాన్ని బోధించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఐలు జిల్లా కార్యదర్శి రమేష్ కుమార్ మక్కడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐలు నేషనల్ కౌన్సిల్ సభ్యులు జలసూత్రం శివరాంప్రసాద్, జిల్లా అధ్యక్షుడు యం.వీ.ప్రసాద రావు, రాష్ట్ర కార్యదర్శి పొనుగోటి కిషన్ రావు, కొత్తగూడెం కోర్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కటికం పుల్లయ్య, కిలారు పురుషోత్తం, జిల్లా నాయకులు అరికాల రవి కుమార్, గడిదేసి కాంతయ్య, జీ.కే.అన్నపూర్ణ, సాదిక్ పాషా, రావిలాల రామారావు, దూదిపాల రవికుమార్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, క్రీడా కార్యదర్శి పిట్టల రామారావు, బార్ లో సీనియర్ సభ్యులు వట్టికొండ సురేష్ బాబు, జె.గోపి కృష్ణ, తోట మల్లేశ్వరరావు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు అనుబ్రోలు రాం ప్రసాద్, లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు తెల్లబోయిన రమేష్, మిట్టపల్లి నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.



## సుజాతనగర్ ప్రభుత్వపాఠశాల్లో ముగ్గుల పోటీలు



సుజాతనగర్, సూర్య (మేజర్‌న్యూస్) – సంక్రాంతి పండుగ సందర్భంగా సుజాతనగర్ ప్రభుత్వ పాఠశాలలో ముగ్గులు పోటీలు నిర్వహజంచారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థినీలను సిపిఐ జిల్లా సమితి సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్ కంచర్ల జమలయ్య, జక్కుల రాములు, కుమారి, కృష్ణ, టీచర్స్ అభినందించారు.

## కోర్టు ప్రాంగణంలో విజయవంతంగా ముగ్గుల పోటీలు



కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడా సాంస్కృతిక పోటీల్లో భాగంగా శుక్రవారం కోర్టు ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొత్తం 24 మంది మహిళా న్యాయవాదులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్న ఈ పోటీల్లో యశోద, యాస మౌనికలకు ప్రధమ బహుమతి, మీనాకుమారికి ద్వితీయ బహుమతి, లీలావతికి త్రితీయ బహుమతి లభించింది. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ జి.భానుమతి, జ్యూనియర్ సివిల్ జడ్జి బి.రామారావు, మహిళా ప్రతినిధి ఏ.మనోరమ, జి.ప్రమీల ఈ పోటీలకు న్యాయమూర్తులుగా వ్యవహరించారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యురాలు జి.కె.అన్నపూర్ణ, ఎస్.భానుప్రియ ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, క్రీడా సాంస్కృతిక కార్యదర్శి పిట్టల రామారావు పర్యవేక్షించారు. పోటీదారులు వేసిన ముగ్గులను అదనపు జిల్లా జడ్జి షాంశ్రీ పరిశీలించారు.

## టిఎస్ జెంకో టోర్నమెంట్‌లో కెటిపిఎస్-5,6,7ల విజయం



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్రస్థాయిలో నిర్వహించు టిఎస్ జెంకో ఇంటర్ ప్రాజెక్ట్స్ ఫుట్‌బాల్, బాల్‌బాడ్‌మెంటన్ టోర్నమెంట్‌లో విజేతలైన క్రీడాకారును డైరెక్టర్ బి.లక్ష్మయ్య, కెటిపిఎస్-7 దశ సీఈ పి.వెంకటేశ్వరరావు, కెటిపిఎస్-5,6 దశల సీఈ ఎం.ప్రభాకర్‌రావు, ట్రైనింగ్ సీఈ కె.శ్రీనివాసబాబులు అభినందించి ట్రోఫిలను అందచేశారు. ఈ టోర్నమెంట్‌లో ఫుట్‌బాల్‌లో కెటిపిఎస్-5,6 దశలు ప్రధమ బహుమతి, కెటిపిఎస్-7దవ 2వ బహుమతి, కెటిపిపి 3వ బహుమతిని గెలుపొందాయి. అదేవిధంగా బాల్‌బాడ్‌మెంటన్‌లో శ్రీశైలం ప్రధమబహుమతి, కెటిపిపి 2వ బహుమతి, కెటిపిఎస్-7దశ 3వ బహుమతి గెలుపొందాయి. ఈ సందర్భంగా డైరెక్టర్ లక్ష్మయ్య మాట్లాడుతూ విజేతలైన క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ, ఓడిపోయిన క్రీడాకారులు విజయం సాదించేందుకు కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రస్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో కూడా విజయం సాదించి ట్రోఫిలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ ఎస్.లోహిత్‌ఆనంద్, జనరల్ సెక్రటరీ వై.వెంకటేశ్వర్లు, కెటిపిఎస్-5,6 జనరల్ సెక్రటరీ టి.వీరస్వామి, బిటిపిఎస్ జనరల్ సెక్రటరీ కె.నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు వారి సూచనలు పాటించి దొంగతనాలు నియంత్రణకు సహకరించాలి

**- అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించండి**
**- పోలీసులకు సమాచారం ఇవ్వండి**
**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైం, సూర్య (మేజర్‌న్యూస్) -సంక్రాంతి పండగ దృష్ట్యా చాలా మంది దూర ప్రయాణాలు చేస్తుంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రజలకు సూచించారు. చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని,రాత్రి వేళల్లో గస్తీని ముమ్మరం చేశామని ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోని పోలీసు వారికి సహకరించాలని సూచించారు.

**- సంక్రాంతికి ఊరెళ్లే వారికి జిల్లా పోలీసు వారి సూచనలు.**

దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన



వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. మెయిన్ డోర్ కు తాళం వేసి వెళ్ళేటప్పుడు ఆ యొక్క తాళం కనిపించకుండా డోర్ కర్టెన్స్ ఏర్పాటు చేసుకోవాలి. వీలైతే హెూం అలారం సిస్టం ను ఏర్పాటు చేసుకుంటే బాగుంటుంది. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఆరుబయట వాహనాలకు హాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ చేసుకునేలా జాగ్రత్తలు తీసుకోవాలి. వాచ్‌మెన్ లేదా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం మంచిది. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఖచ్చితంగా సమాచారం అందించండి. అనుమానాస్పదంగా తమ వీధుల్లో తిరిగే కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలి.

# మహబూబ్ బాద్ నుండి ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలి



**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ శంకర్ నాయక్**

భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) త్వరలో తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న పార్లమెంటరీ ఎన్నికల్లో మహబూబాబాద్ నుంచి కాంగ్రెస్ పార్టీ ఎం.పి అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ శంకర్ నాయక్ కోరారు... శుక్రవారం భద్రాచలం పట్టణంలో గల హరిత హెూటల్ నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భద్రాచలం, పినపాక, ఇల్లందు నియోజక వర్గాల లో లంబాడీ కులస్తుల ఓటు బ్యాంకు ఎక్కువగా ఉందని కనుక బంజార కులానికి చెందిన నాకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇస్తే ఎంపీ గా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు... తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు ఆకాంక్షిస్తూ జిల్లా లో నా వంతు కాంగ్రెస్ పార్టీకి కృషి చేశానని, ఆ నమ్మకంతోనే మహబూబ్ బాద్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థిగా నన్ను గుర్తించి ఎంపీ సీటు కేటాయిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.... కనుక కాంగ్రెస్ పార్టీ అతిష్టాన%శీ% నమ్మకంతో ఉన్నానని ఆయన తెలిపారు .

## ప్రజలందరూ సంక్రాంతి పండుగ ఆనందముగా జరుపుకోవాలి.. డి యస్ పి.. యన్ వెంకటేష్

దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )- ప్రజలందరూ ఎంతో ఆనందముగా జరుపుకొనే బోగి, సంక్రాంతి, కనుమ పండుగలను ఆనందముగా జరుపుకోవాలని పాల్వంచ డి యస్ పి. యన్ వెంకటేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులందరూ సుఖసంతోషాలతో జరుపుకొనే తెలుగువారి పండుగ సంక్రాంతి భోగభాగ్యలతో జరుపుకోవాలని అన్నారు ఈ దిశలోనే కొడిపందేలు, పేకాట లాంటి జూదాలకు పాల్పడితే సహించేది లేదని చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ఈ క్రమం లోనే స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ రవికుమార్ జూదరులపై నిఘా పెంచారు.



# మిర్చి ధర తగ్గడం పై మంత్రి తుమ్మల ఆగ్రహం

### మిర్చి మార్కెట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల



ఖమ్మం, (సూర్య బ్యూరో) ఖమ్మం నగరంలో వ్యవసాయ మార్కెట్లో మిర్చి ధర తగ్గడంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు శుక్రవారం ఉదయం మిర్చి మార్కెట్ ఆకస్మికంగా సందర్శించిన మంత్రి తుమ్మల స్వయంగా మిరపకాయలు పట్టుకొని పరిశీలించారు.మంచిగా వున్న కాయలకు ధర తగ్గించి ఇస్తున్న వారి పై అగ్రహం వ్యక్తం చేశారుమిర్చి మార్కెట్ లో తక్కువ ధరకు మిర్చిని కొంటున్న కమీషన్ దారులకు మంత్రి తుమ్మల హెచ్చరిక జారీ చేశారు.క్వాలిటీ ఉన్న మిర్చినీ కూడా తక్కువ ధరకు కొనడం పై ఆగ్రహం వ్యక్తంచేశారు.
మార్కెట్ అధికారులు ప్రతిరోజు పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశారు.. మిర్చి ధర తగ్గడం పై మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ ని ఖమ్మం రావాలని ఆదేశించారు.రైతులు మోస పోకుండా ఇతర శాఖలను సమన్వయం చేసుకొని రైతుకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు

# ఇల్లందులో ఘనంగా ప్రియాంక జన్మదిన వేడుకలు

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) - కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ జన్మదినాన్ని ఇల్లందు పట్టణ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ మహిళా అధ్యక్షురాలు గాలిపల్లి స్వరూప మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నికల ముందు ప్రియాంక గాంధీ విస్తృతంగా పర్యటించి ప్రజలను చైతన్యపరచి అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేసారని అన్నారు. కేంద్రంలో కూడా అధికారంలో రావడానికి వారి నాయకత్వం ఎంతగానో అవసరమాని, ప్రతి ఒక్కరు ప్రియాంకను ఆదర్శంగా తీసుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి పుట్టిన మరిన్ని జరుపుకోవాలని ఆ భగవంతునని కోరుతూ వారికి ఆయుష్షు, ఆరోగ్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, జనరల్ సెక్రెటరీ జాఫర్, మహిళా ఉపాధ్యక్షురాలు చేంచ్చమ్మ, నిర్మల, లక్ష్మి, భారతి, సునీత, సరస్వతి, పద్మావతి, వరలక్ష్మి, కృష్ణవేణి, స్వాతి, ఝాన్సి, చిన్ని, కృష్ణ, పాల్గొన్నారు.

